ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఏప్రిల్ 19, 2009





నాకు స్ఫూర్తినిచ్చిన పుస్తకం

కథా నిలయం
శ్రీకాకుళం
కథ
39292

స్విట్జర్లాండ్

నల్లడబ్బుకు స్వర్గధామం

హ్యాపీ బర్త్‌డే

(2009 ఏప్రిల్ 19 నుంచి
2009 ఏప్రిల్ 25 వరకు)

నిఖిల
ఏప్రిల్-23
మాధవి-చిట్టి
ఉప్పల్-హైదరాబాద్

ఎం. హిమబిందు
7సం॥, ఏప్రిల్-2002
విమల-యాదయ్య
అంబర్‌పేట్-హైదరాబాద్



ఎం.డి. జియా
4సం॥,ఏప్రిల్-24
షబ్నామ్ ఉన్నిసా-జలీల్ అహ్మద్
కర్నూలు

సాయి తనిష్క
1సం॥, ఏప్రిల్-21
పావని-పాండు రంగ
కర్నూలు

పి. అఖిల్‌నాయుడు
1సం॥, ఏప్రిల్-2008
పద్మావతి-కమల్
విజయవాడ-కృష్ణలంక

ఎం. సాయి తేజ
ఏప్రిల్-20
సుజాత-శ్రీను
వెంకటేశ్వరకాలనీ-మ॥నగర్

షేక్. మజీద్
3సం॥, ఏప్రిల్-19
అహ్మద్‌బేగం-మహబూబ్‌పాషా
యదగిరిగుట్ట-నల్లగొండ

ఆర్. వెంకట కళ్యాణ్‌రామ్(రామస్వామి)
5సం॥, ఏప్రిల్-2004
భాగ్యరేఖ-సాంబశివరావు
చందర్లపాడు-కృష్ణా

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి
ప్లాట్ నెం. 21/1, ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగం పల్లి,
హైదరాబాద్-500 020

మనలో మాట

కొత్త నిరసన

'కాదేదీ కవితకనర్హం' అన్నాడు మహాకవి. ఆ మాట చదివారో విన్నారో గానీ మనవాళ్లు విజృంభిస్తున్నారు. సకల సందర్భాలకూ, సర్వ పోలికలకూ దానిని అన్వయించి పారేశారు! ఆ అన్వయం గతేడాది డిసెంబరు 14న ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో జరిగిందదే! 'కాదేదీ నిరసనకనర్హం' అనుకున్న ఓ విలేకరి ముంతజార్ అల్ జైదీ- అమెరికా (అప్పటి) అధ్యక్షుడు జార్జిబుష్ మీద బూటు విసిరాడు. ప్రపంచవ్యాప్తంగా అదో సంచలనం! ఎందరెందరికో సంబరం, సంతోషం! బుష్‌పై బూటు ఎగిరిన మరుక్షణంలోనే ఇంటర్నెట్లో 'బుష్షూ - బూటూ' ఆటలు మొదలయ్యాయి. బుష్షును ఎక్కువసార్లు బూటుతో కొట్టినవాడే జగదేకవీరుడు అన్న తరహాలో ఆన్‌లైన్ పోటీలూ జరిగాయి. బుష్షులకు ఇలాంటి 'జగత్ప్రసిద్ధి' మొదటినుంచీ ఉంది. ఎప్పుడో బొబ్బిలియుద్ధం కాలం నాటి బుస్సీదొరను ఉత్తరాంధ్ర జనం ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. పసిపిల్లలను భయపెట్టటానికి- 'అడిగో బూచి' అనో, 'మాటినకపోతే బూచాడొస్తాడ'నో బెదిరిస్తారు. ఆ బూచీ, బూచాడూ వేరెవరో కాదు? బుస్సీనుంచి అవతరించినవాడే అయి వుంటాడు.

ప్రసిద్ధ నిరసనలు ఉత్తుత్తినే చోటు చేసుకోవు, ఊరకనే పోవు. ఉగ్రవాదంపై యుద్ధం పేరిట బుష్ సాగించిన నరమేధంపై సగటు మనిషి సహజమైన ప్రతిస్పందన జైదీ బూటు దాడి! అందువల్లే- ప్రపంచం అతడి చర్యను తప్పు పట్టలేదు, పైగా జై కొట్టింది!

తీవ్ర అవమానానికి ప్రతీకగా 'చెప్పు దెబ్బ' ప్రయోగం ఎప్పటినుంచో జన సంస్కృతిలో ఉంది. 'చెప్పుతో కొడతా'నన్నది చాలా తీవ్రమైన ఓ హెచ్చరిక, ఓ తిట్టు. నిజంగా కొట్టినా, కొట్టకపోయినా చెప్పుతో కొడ్తాను అని నోటితో అన్నా కొట్టినంత తీవ్రంగా ఉంటుంది అవతలి వాడి ప్రతిస్పందన. ఇప్పుడదే నిరసనకు సరికొత్త నిర్వచనంగా మారింది. ఇక అంతర్జాతీయ నిరసన చిహ్నం ఏదంటే- బూటు అని చెప్పాలేమో! కేంద్ర హోంమంత్రి చిదంబరంపై సిక్కు జర్నలిస్టు బూటు విసరడం సభ్యతా? సంస్కారమా? సమంజసమా? అంటే- కానే కాదు. ఇలాంటి నిరసన ఎక్కడా సమర్థనీయం కాదు.

కానీ, ఈ బూటు వెనకా ఒక కథ ఉంది, కన్నీళ్ల వ్యథ ఉంది.
ఏ దేశపు పాలకులైనా దీనిని అర్థం చేసుకోవాలి.
ఈ బూటు కూడా బుష్ మాదిరిగానే చిదంబరానికీ తగల్లేదు.
కానీ, తగలాల్సిన చోట తగిలింది. జరగాల్సిన దాన్లో కొంత జరిగింది.
అదేంటో, జగదీష్ టైట్లర్‌ను, సజ్జన్‌కుమార్‌నూ అడిగితే చెబుతారు!

★

కథా నిలయం

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	3
స్ఫూర్తి	...	4
ఆరోగ్యం	...	10
తెల్సా	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
న్యాయ సలహాలు	...	17
రుచి	...	21
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

కథ ...6
పల్లెటూరు

సీరియల్ ...8
గని

చూద్దామా ... 18
మందిరాల వనం వారణాసి

కూల్‌కూల్‌గా ... 22
హిమ క్రీములు



అవుతుంది మరెందరికో 'స్ఫూర్తి'

కొత్తగా సీరియల్ ప్రారంభించడం సంతోషంగా వుంది. మరో కొత్త శీర్షిక స్ఫూర్తి మాకు మనస్ఫూర్తిగా నచ్చింది. అలాంటి పుస్తకాలు మరెందరికో స్ఫూర్తి కలిగిస్తాయి. మనలో మాటగా ఏప్రిల్ 5వ తేదీన అందించిన కోతలకాలం చదువుతుంటే నిజంగా నేటి రాజకీయ నాయకులు కోతలు కోయడానికి తప్ప ఆ కోతలు చేతల్లో చూపించేట్టుగా కనిపించడంలేదు. ఆరోగ్యంలో మూర్ఛవ్యాధి గురించి చక్కటి అవగాహన కలిగించేలా వివరించారు. తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసినందుకు అభినందనలు.

ఎం. సంతోష్, గుడివాడ.

సీరియల్ ఇస్తున్నందుకు సంతోషం

ఏప్రిల్ 5వ తేదీ నాటి స్నేహలో అట్టమీది కథ పొలిటికల్ ఎంపైర్ ద్వారా వర్తమాన రాజకీయ ఎన్నికల సమాచారాన్ని మా ముందుంచారు. అతి పెద్ద గుడ్డుతో పాటు ఆర్ట్ బిట్స్ నిజంగా అదిరాయి. 'చూద్దామా' లో కరిగిపోయిన చరిత్రకు చిరు చిహ్నాలుగా మిగిలిన కట్టడాలను కళ్లకు కట్టినట్టు వివరించారు. 'శేషజీవితం' కథ బావుంది. వర్షాకాలమైనా ఎండాకాలమైనా మన వెన్నంటి ఉండి నీడనిచ్చే గొడుగు గురించి చక్కగా తెలియజేసిన కాకర్లమూడి విజయ్ గారికి కృతజ్ఞతలు. బాల నేస్తాలులో చిత్ర విచిత్రం అంశం అంటే మాకెంతో ఇష్టం. సలహాలు శీర్షిక లోని నరసింహారావుగారి సలహాలు, సూచనలు... ఆయా సమస్యలున్న వారికే కాకుండా అందరికీ అవగాహన కలిగింప జేస్తున్నాయి. 'గని' సీరియల్‌ను మాకందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. మనలో మాటగా కోతలకాలం అంశంతో ఇప్పుడున్న కరెంటుకోతతో సహా నాయకుల కోతల సాక్షిగా... అందరం అంగీకరించాల్సిందే మరి! ఎవరికోతలు ఎవరి తలరాతలను మారుస్తాయో వేచి చూద్దాం...

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం.

జీవితాన్ని కాచి వడపోసిన కథ

ఇద్దరు వ్యక్తుల కలయిక స్నేహం. రెండు హృదయాల కలయిక ప్రేమ. కోట్లాది పాఠకుల హృదయ స్పందన ఆదివారం అనుబంధం స్నేహ. ఏప్రిల్ 5వ తేదీ సంచిక మా అంతరంగాన్ని తట్టి లేపింది. ముఖ్యంగా మనలో మాట 'కోతల కాలం' కళ్లు తెరిపించింది. 'ఎండకైనా వానకైనా' మనల్ని కూల్‌కూల్‌గా ఉంచే గొడుగు చరిత్ర ఆశ్చర్యచకితుల్ని చేసింది. 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అట్టమీది కథ 'పొలిటికల్ అంపైర్' చాలా బావుంది. భారతదేశంలో ఉన్న పార్టీలు, విధి విధానాలు, లోటుపాట్లు చదివేకొద్దీ ఆసక్తికరమైన విషయాలు తెలిశాయి. చివరిగా శేషజీవితం కథ మంతెన సూర్యనారాయణరాజు గారి కలం నుండి జాలువారిన ఓ చక్కని ఆణిముత్యంలా వుంది. జీవితాన్ని కాచి వడపోసినట్లుంది. ఈనాడు నగరాల్లోనూ, పట్టణాల్లోనూ వృద్ధాశ్రమాలు రోజు రోజుకు ఎందుకు పెరుగుతున్నాయో అర్థం అయింది. ఇలా రాస్తూ పోతే అన్ని పేజీలు పాఠకులను రంజింప చేస్తున్నాయి. అన్ని రకాల అంశాలతో వారం వారం విశేష విజ్ఞానాన్ని పాఠకులకు అందిస్తున్న ప్రజాశక్తి యాజమాన్యం వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ...

మదీన, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

కోతలు వారికే చెల్లు

ఏప్రిల్ 5వ తేదీన వచ్చిన స్నేహ సంచికలో మొదలైన గని సీరియల్ బావుంది. మళ్లీ సీరియల్ ప్రారంభమైనందుకు చాలా ఆనందంగా వుంది. 'కూల్ కూల్‌గా' లో వచ్చిన ఎండకైనా వానకైనా గొడుగే... చదివి గొడుగుల చరిత్ర ఎప్పటిదో తెలుసుకున్నాం. స్ఫూర్తిలో ఈ వారం అందించిన 'మార్క్సిజం అంటే ఏమిటి?' పుస్తకం గురించి చెప్పిన అభిప్రాయాలు, వారికెందుకు ఆ పుస్తకం అంతగా నచ్చిందో తెలియజెప్పడం బావుంది. ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం అనిపిస్తోంది. కోతల కాలం చెప్పిన తీరు బాగుంది. ఇది నిజంగా కోతల కాలమే... రైతులు పంట పొలాల్లో కోతలు కోస్తుంటే, రాజకీయ నాయకులు మరో రకంగా వారికిష్టమైనట్లు వెనుకా ముందూ చూసుకోకుండా కోతలు కోసేస్తుంటారు. ఏది చేసినా వారికే చెల్లుతుంది.

టి.రాజ్యలక్ష్మి, గుంటూరు.

'పొలిటికల్ ఎంపైర్' బావుంది

ఏప్రిల్ 5వ తేదీ సంచికలో మాకందించిన అట్టమీది కథ 'పొలిటికల్ ఎంపైర్' శీర్షికలో ఎన్నికల కమీషనర్‌ను ఎవరు నియమిస్తారో, వారి నియామకం ఎలా జరుగుతుందో, ఇంకా 1950 వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఎవరెవరు ఎన్నికల కమీషనర్లుగా పని చేశారో చక్కగా వివరించారు. ఇంకా ఎన్నికల నిర్వహణ తీరు గురించి తెలియజేసినందుకు సంతోషంగా వుంది. చివరి పేజీలో 'అతిపురాతన అండా, ఆర్ట్ అదిరెనులే' బాగున్నాయి. కానీ ఆర్ట్ బొమ్మలు అన్ని పెట్టకుండా ఒకటి రెండు మాత్రమే పెద్దగా పెడితే బాగా కనిపించేవి.

అరుణ, విజయవాడ.

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు, ఆర్థికమైనవి కావచ్చు, మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

ఒక శీతల సాయంత్రం

- గవిడి శ్రీనివాస్

మెత్తగా రెండు హృదయాలు కలిసినంత
నిశ్శబ్దంగా తట్టిన
శీతల పవనం
ఊహల లోగిళ్లలో
దృశ్యాలను వెదుకుతూ నేను
ఈ సంజెవేళ
నా ప్రియురాలితో
వెన్నెల సరస్సులో
కలువ పూల సౌందర్యాన్ని
హత్తుకున్నట్టు అద్దుకున్నట్టు
నీటిలో కప్పుకున్న చలిని
ఒంటరి నేలపై కౌగిలిస్తున్నట్టు
శీతల చలి నన్ను
తడి తడిగా వుంచింది
ఈక్షణం
ఆ జాబిలి సొగసును పట్టే
నా కలల ఒడి
ఆమె పైట కావాలి
పూసిన లేత చూపుల్లో
ఎగసే కురుల సౌందర్య
నందనవనం కావాలి
రంగు వర్ణాలూ అవ్యక్త హృదయాలూ
తడిసి ముద్దయి
నదిలా జారాలి
ఆమె వీనుల సందుల్లో
సంగీతాన్ని తాకుతూ
ఆరేసిన ఈ కళ్లతో
ఆమె కాలి పారాణి వెంట అలసి
ఈ చలి పెదవుల్ని విదిలించాలి
ఇసుక తిన్నెల
గరికి పూసల
చలనాన్ని ఆస్వాదిస్తూ
నీటిలో రాలిన
చంద్రవంకల్ని ఏరుకుంటూ
ఈ శీతల సుగంధాన్ని
నక్షత్రాల పువ్వుల్ని
నీటి దోసిళ్లలోనే దాచా
మనో వీధిలో
పుష్పక విమానమెక్కి
నే జాతర చేస్తున్నట్టు
అరవిళ భావాల మధ్య
శీతల సుందరిని ముస్తాబు చేస్తూ
ఈ సంధ్యను ముగిస్తాను.

కవిత్వమ్

సంక్షోభంలో ప్రపంచీకరణ

- ఎస్. భారతీ విశ్వనాథ రెడ్డి

ఆశల స్వప్నమా!
అవకాశాల స్వర్గమా!
చరిత్ర పుటల... ప్రపంచపు
ఆకాశంలో ఏకధ్రువ నక్షత్రమా!
దేశదేశాలను కనుసన్నల్లో ఆడించిన అమెరికా
దేశమా!
ఏమిటి ఈ అవకతవక సంక్షోభం?
స్వర్గానికెళ్లి స్థిరపడాలనే
విద్యార్థుల కలల్లో కలకలం సృష్టిస్తోంది ఈ సంక్షోభం
స్వదేశాలకు పారిపోయేలా చేస్తోంది
సునామీలా... వ్యాపించిన ఈ ఆర్థిక సంక్షోభం
ఏమిటి? ఈ అవకతవక సంక్షోభం
తుఫాను గాలికి చిగురుటాకులా
వణికిపోతున్న ఓ అమెరికా అగ్రరాజ్యమా!
మేరువులా ఎదిగినా రేణువులా
నేలరాలి తల్లడిల్లే ఓ అమెరికా దేశమా!
పారదర్శకత లోపించిన లావాదేవీలు
ఊబిలోకి దిగబడి పోతుంటే...
ప్రణాళికలు లేని ప్రయత్నాలు
బ్యాంకుల ప్రాణాల మీదకు తెచ్చాయి.
అనుభవిస్తున్న ఈ ఆర్థిక "ఆత్మ సంక్షోభం"
స్వయంకృతమేనని గమనించావా?
స్వీయ అస్థిత్వమేనని గుర్తించావా! (అనిపిస్తోందా?)
ఆర్థిక ప్రళయమొస్తుందని తెలిసీ...
శక్తికి మించిన విస్తరణ.... అవసరమా?
పెను భారాన్ని మోస్తూ... ఆర్థిక సంస్థలనావ
దివాళా దిశగా నడుస్తుంటే....
ఉదాసీనత అవసరమా!
సంక్షోభానికి నీ ఉదాసీనతే కారణమని
గమనించావా?
సంక్షోభం... సంక్షోభం.... సంక్షోభం
ఎక్కడ చూసినా సంక్షోభమే...
ఇలా ఆర్థిక "మాంద్యపు" దెబ్బకు
దేశ దేశాలు కుప్పకూలిపోతుంటే...
నీడలా వెంటాడే సంక్షోభం నుండి
బయటపడే సంక్షేమ మార్గాలనాలోచించావా?
నా స్వతంత్ర్య భారతమా?
ఈ సంక్షోభపు సునామీ... తాకిడి రేపటినాడు
మనకు తగలకుండా.... జాగ్రత్త వహించుమా!
నినుగన్న నా దేశమా! నా భారత దేశమా!

స్ఫూర్తి



ఆర్. సుధా భాస్కర్

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



పథ నిర్దేశం చేసిన శిలాక్షరాలు

"మేమిద్దరం జీవన సౌందర్యం కోసం బతికాము. అందుకే యుద్ధ భూమిలో నిలిచాం. అందుకే మరణిస్తున్నాము. మళ్ళీ మళ్ళీ చెప్తున్నాం మాపేర్లకు దు:ఖానికి ఎపుడూ పొత్తు కలపకండి" అంటూ ఆదేశించాడు. ఎంత ధైర్యం ఉండాలి ఆ మాటలు చెప్పడానికి? సరిగ్గా ఇటువంటి వాక్యాలే నన్ను ఉద్రేక పరిచాయి. ఉత్సాహపరిచాయి. నమ్మిన ఆశయానికి అంకితమయ్యేలా చేశాయి. ఇంత బుల్లి పుస్తకంలో పోలీసుల చిత్ర హింసల్ని ఎలా భరించాలో, ఎందుకు భరించాలో, ఆశయానికి అంకితమై ఎలా నిలవాలో, శత్రువుకు సింహ స్వప్నంలా ఉండటమెలాగో తన ఆచరణ ద్వారా చూపించాడు ఫ్యూజిక్. తాను చిత్రహింసల్లో చితికిపోతున్నా తోటి కమ్యూనిస్టు ఖైదీలు నీరస పడకుండా ఉండాలని, ఏ ఒక్కరూ నిరాశతో క్రుంగిపోకుండా నాయకుడుగా ఆయన పడ్డ తపన, ఆవేదన అంతా ఇంతా కాదు. "నీవు ఉరికంబం ఎక్కబోతున్నా జైలు గదులన్నీ నీకేసి తేరిపారచూస్తాయి. (చిత్రహింసలతో దేహం ముక్కలుగా విరిగి పోయినా) నీవు ధైర్యంగా నిటారుగా నడిచి తీరాలంటాడు ఫ్యూజిక్. వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఆయన ప్రయత్నించిన తీరు స్ఫూర్తిదాయకం, కమ్యూనిస్టు ఖైదీలు జైళ్లలో, కోర్టులో ఎలా ప్రవర్తించాలో నేర్చుకోడానికి "రక్తాక్షరాలే" సాక్షి.

'నేటికి' 'రేపటికి' తేడా 24 గంటలు మాత్రమేనా? కాదని జూలియస్ ఫ్యూజిక్ రుజువు చేశాడు. ఈ 'నేడు' పదేళ్ళుండొచ్చు. యాభై ఏళ్ళుండొచ్చు. కాని సోషలిస్టు 'రేపు' మాత్రం ఒకటే. భవిష్యత్‌లో పురుడు పోసుకోనున్న సోషలిస్టు సమాజంపై నాలో అచంచల విశ్వాసాన్ని పాదుకొల్పింది "రక్తాక్షరాలు". 1974-75లో అది కల్గించిన అనిర్వచనీయ అనుభూతిని వివరించే ప్రయత్నం చేస్తాను.

సంవత్సరంపైగా 'గెస్టపో' పోలీసులు చిత్రహింసలు పెట్టినా, మృత్యువు తన జైలు గదిలో తచ్చాడుతున్నా, నాజీ హంతక మూక సభ్యుడు రోస్లర్‌తో "తామే గెలుస్తామ"ని, నాజీలు 'చస్తారని' చెప్పగలిగిన జూలియస్ ఫ్యూజిక్ ధైర్యం అసాధారణం. ఇదే నన్నీ పుస్తకానికి 'వీర ఫ్యాన్'గా మార్చింది.

హిట్లర్ నాయకత్వంలోని నాజీలు చెకోస్లేవేకియాను ఆక్రమించుకుని కమ్యూనిస్టు వేట సాగిస్తున్న రోజుల్లో పోలీసు కుక్కలకు దొరికాడు జూలియస్ ఫ్యూజిక్. 1942 ఏప్రిల్ 24న ఒక ద్రోహి కారణంగా పోలీసులకు చిక్కిన జూలియస్ 1943 సెప్టెంబర్ 8న బెర్లిన్‌లో ఉరితీయబడే వరకు సుమారు 500 రోజులు చిత్రహింసలకు గురయ్యాడు. కామ్రేడ్ జూలియస్ ఆ దేశంలో అత్యంత ప్రేమించబడే కవి, రచయత. ఆయన కవిగానే గాక కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుని స్థాయిలో అజ్ఞాత జీవితం గడుపుతున్న ప్రొఫెసర్ హురాన్ (అజ్ఞాతంలో ఆయన పేరు) జైల్లో ప్రదర్శించిన ధైర్యసాహసాలు అనన్యసామాన్యం. జైళ్ళు, నిర్బంధాలు, చిత్రహింసలు ఎలా వుంటాయో తెలియని మన తరం వారంతా కంఠతా పట్టాల్సిన పుస్తకం 'రక్తాక్షరాలు'. గుంటూరు ఎ.సి కాలేజీలో డిగ్రీ చదివే రోజుల్లో (1972-75) శంకరవిలాస్ సెంటర్‌లోని ఒక పత్రికల షాపులో వారంవారం క్రమం తప్పని కొనుగోలుదారుడ్ని నేను. ప్రజాశక్తి (అపుడు వీక్లీనే) జనశక్తి పత్రికల్ని రెగ్యులర్‌గా చదివేవాడ్ని. సమాజం బాలేదనే వరకూ అర్థమౌతున్నా నూతన సమాజాన్ని ఎలా ఆవిష్కరించాలో మాత్రం అస్పష్టతే ఉండేది.

జనశక్తి ప్రభావంలో తరిమెల నాగిరెడ్డి పంథా సరైందని అనిపించేది, ప్రజాశక్తి ప్రభావంలో సిపిఎం పంథా కరెక్టనిపించేది. ఈ గందరగోళంలో నా క్లాస్‌మేట్ సిహెచ్. సువర్ణమూర్తి ద్వారా ఎస్‌ఎఫ్ఐ సభ్యుణ్ణి అయ్యాను. కాని నేను వెతుక్కుంటూ వెళ్ళి సభ్యుణ్ణి అయిన సంఘం డియస్ఓ. దాని తరువున గుంటూరు నగరంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలపై నేను చేసిన అధ్యయనం ఆ రోజుల్లో "ఆలోచన" పత్రికలో ప్రచురితమైంది (అదే నామొట్టమొదటి రచన). ఆ రాజకీయ గందరగోళం మధ్య "రక్తాక్షరాలు" చదివాను. ఎవరిచ్చారో జ్ఞాపకం లేదుకాని దీన్ని

బహుశా గుంటూరు హిందూ కాలేజీలో చదువుతున్న డియస్ఓ నాయకుడుగాని, ఆరోజుల్లో మెడికోగావున్న ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డా॥ మిత్రా (ప్రస్తుత ప్రజారాజ్యం నాయకుడు) గాని ఇచ్చి వుండొచ్చు. "రక్తాక్షరాలు" వేసిన దారి నా స్మృతి పథంలో శాశ్వతంగా నిలిచిపోయింది. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ కార్యకర్తగా పని చేసేటప్పుడు, స్టేట్‌బ్యాంకు ఉద్యోగిగా కరీంనగర్‌లో పని చేసేటపుడు నా లక్ష్యానికి నన్ను ఎప్పుడూ దూరం చేయని పునాది వేసింది "రక్తాక్షరాలు".

ఈ పుస్తకానికి మరో ప్రత్యేకత వుంది. నాజీల రాక్షసత్వం గురించి, అండర్‌గ్రౌండ్ పార్టీ నిర్మాణం, దాని మెళకువల గురించి, రహస్య జీవితంలో చేయకూడని పొరపాట్ల గురించి, చిత్రహింసల మధ్య పార్టీ రహస్యాన్ని కాపాడిన ఔన్నత్యాన్ని గురించి, రెండు దెబ్బలకే రహస్యాలను బడ,బడ కక్కేసే బలహీనుల గురించి 83 పేజీల చిరు పొత్తంలో జూలియస్ ఫ్యూజిక్ వర్ణించిన తీరు అద్భుతం. ఇన్ని విషయాలు ఆనాడు అర్థం కాకున్నా ఆపుస్తకంలోని భాష 'జూలో (ఒక జైలు అధికారి జూలియస్ ఫ్యూజిక్‌ను 'జూలో' అని సంబోధిస్తాడు) శైలి నన్ను కట్టిపడేసింది. ఈ పుస్తకంలోని జెలినిక్స్‌లు, డా॥ జెడినిక్ ఫిటిచ్, బోజీన వుల్పనోవా, ప్రొఫెసర్ ఫెల్బర్ వంటి చాలామంది విషయం ఒకెత్తు కాగా మిరెక్ విషయం ఒకెత్తు. ఇతను విప్లవ ద్రోహం చేశాడు కాబట్టి ప్రత్యేకంగా పేర్కొనడం లేదు. ద్రోహం చేయడానికి ఒక పరీక్షలో నిలబడగలగటం చాలదనే దానికి ఈ మిరెక్ నిదర్శనం. ధైర్యానికి మారుపేరుగా చెప్పుకున్న వ్యక్తి, స్పెయిన్ అంతర్యుద్ధంలో పాల్గొనేటపుడు తుపాకి గుండ్లకు జంకని వ్యక్తి, ఫ్రెంచ్ కాన్సన్‌ట్రేషన్ క్యాంపులో బాధలకు తలొగ్గని వ్యక్తి ఈ మిరెక్. కాని జర్మన్ పోలీసుల చేతిలో స్విచ్ చూసి (షాకులిచ్చేందుకు వాడేది) గజగజ లాడి పోయాడని రాశాడు ఫ్యూజిక్. ఆశయ బలం లేకపోతే ఏవిధంగా దిగజారి పోతారో ఇది మనకు తెలియచేస్తుంది. 'ధైర్యవంతుడు ఒకసారే చస్తాడు, పిరికి వాడు రోజూ చస్తాడన్న' విషయం మనందరికీ తెల్సిందే, కాని ఫ్యూజిక్ స్వానుభవం "పిరికివాడు తన ప్రాణమేకాదు ఇతరుల ప్రాణాలను సైతం బలి తీసుకుంటాడ"ని నేర్పింది. కామ్రేడ్ జూలియస్ ఫ్యూజిక్ భార్య అగస్టీనా కూడ పాంక్రాస్ జైల్లో చిత్ర హింసలనుభవిస్తోంది. ఆయనకా విషయం తెలుసు. మధ్యలో తనని గుర్తు పట్టడానికి ఆమెను ఈడ్చుకొస్తారు. నోట్లో నుండి కారిన రక్తాన్ని నాలుకతో తుడిచేసినా, శరీరంలోని ప్రతి అంగుళం నుండి రక్తం కారి గడ్డలు కట్టినా ఆయనెవరో తెలియదని అగస్టీనా చెప్పినందుకు "శక్తికొద్దీ ప్రయత్నించి సంతోషం వెలిబుచ్చే చూపులతో వీడ్కోలిచ్చానని" రాసిన వాక్యం చదివి కళ్ళు చెమర్చని వారుంటారా?

తాను చనిపోవటం గ్యారంటీ అని తెలిసి 1943 మే19న "వాంగ్మూలం" రాశాడు ఫ్యూజిక్. "మేమిద్దరం జీవన సౌందర్యం కోసం బతికాము. అందుకే యుద్ధ భూమిలో నిలిచాం. అందుకే మరణిస్తున్నాము. మళ్ళీ మళ్ళీ చెప్తున్నాం మాపేర్లకు దు:ఖానికి ఎపుడూ పొత్తు కలపకండి" అంటూ ఆదేశించాడు. ఎంత ధైర్యం ఉండాలి ఆ మాటలు చెప్పడానికి?

సరిగ్గా ఇటువంటి వాక్యాలే నన్ను ఉద్రేక పరిచాయి. ఉత్సాహపరిచాయి. నమ్మిన ఆశయానికి అంకితమయ్యేలా చేశాయి. ఇంత బుల్లి పుస్తకంలో పోలీసుల చిత్ర హింసల్ని ఎలా భరించాలో, ఎందుకు భరించాలో, ఆశయానికి అంకితమై ఎలా నిలవాలో, శత్రువుకు సింహ స్వప్నంలా ఉండటమెలాగో తన ఆచరణ ద్వారా చూపించాడు ఫ్యూజిక్.

తాను చిత్రహింసల్లో చితికిపోతున్నా తోటి కమ్యూనిస్టు ఖైదీలు నీరస పడకుండా ఉండాలని, ఏ ఒక్కరూ నిరాశతో క్రుంగిపోకుండా నాయకుడుగా ఆయన పడ్డ తపన, ఆవేదన అంతా ఇంతా కాదు. "నీవు ఉరికంబం ఎక్కబోతున్నా (జైలు గదులన్నీ) నీకేసి తేరిపారచూస్తాయి. (చిత్రహింసలతో దేహం ముక్కలుగా విరిగి పోయినా) నీవు ధైర్యంగా నిటారుగా నడిచి తీరాలంటాడు ఫ్యూజిక్. వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఆయన ప్రయత్నించిన తీరు స్ఫూర్తిదాయకం, కమ్యూనిస్టు ఖైదీలు జైళ్లలో, కోర్టులో ఎలా ప్రవర్తించాలో నేర్చుకోడానికి "రక్తాక్షరాలే" సాక్షి. చివరికి తాము కేసు "ఓడిపోయిన" తరువాత "నా ప్రాణాన్ని నా సహచరుల జీవితాలను కాపాడ్డానికి ఇప్పటికి 13 మాసాల్నించి ఉత్సాహంతో ఉపజ్ఞతో పోరాడుతున్నాను, ఆర్య సాంప్రదాయమంటు వాగుతున్నారు. దాన్ని పటాపంచలు చేశాను. కాని వాళ్ల చేతుల్లో న్యాయశాస్త్రమనే గొడ్డలి ఉంది. దుర్మార్గం ఉంది. అందుకే ఓడిపోయాను" అంటూ ఆయన రాసిన మాటలు 'రాజ్యాంగయంత్ర' స్వభావాన్ని స్పష్టం చేస్తాయి.

ఒక చెకొస్లవేకియన్ గార్డ్ కాగితాలు, పెన్సిల్ అందించక పోయుంటే, మరో సానుభూతి పరుడైన వార్డన్ వాటిని బయటికి చేరవేసి ఉండకపోతే ఇంత అత్యద్భుత పుస్తకం నేడు మన చేతిలో ఉండేదే కాదు.

క్రామేడ్ జూలియస్ ఫ్యూజిక్ చెప్పినట్లే "ఇది జీవితం. నాటకం కాదు. ప్రత్యక్ష జీవితానికి ప్రేక్షకులంటూ ఉండరు. మీరంతా దాన్లో పాల్గొనేవాళ్ళే!" ఇటువంటి భావాలు నా మనసులో ఇంకిపోయి, లోతుగా వేళ్ళూనుకున్నాయి.

అందుకే "రక్తాక్షరాలు" నాకు సంబంధించినంతవరకు శిలాక్షరాలుగా ఎప్పటికీ నిలిచి ఉంటుంది.

★



నాజీల రాక్షసత్వం గురించి, అండర్‌గ్రౌండ్ పార్టీ నిర్మాణం, దాని మెళకువల గురించి, రహస్య జీవితంలో చేయకూడని పొరపాట్ల గురించి, చిత్రహింసల మధ్య పార్టీ రహస్యాన్ని కాపాడిన ఔన్నత్యాన్ని గురించి, రెండు దెబ్బలకే రహస్యాలను బడ,బడ కక్కేసే బలహీనుల గురించి 83 పేజీల చిరు పొత్తంలో జూలియస్ ఫ్యూజిక్ వర్ణించిన తీరు అద్భుతం. ఇన్ని విషయాలు ఆనాడు అర్థం కాకున్నా ఆపుస్తకంలోని భాష 'జూలో (ఒక జైలు అధికారి జూలియస్ ఫ్యూజిక్‌ను 'జూలో ' అని సంబోధిస్తాడు) శైలి నన్ను కట్టిపడేసింది. ఈ పుస్తకంలోని జెలినిక్స్‌లు, డా॥ జెడినిక్ ఫిటిచ్, బోజీన వుల్పనోవా, ప్రొఫెసర్ ఫెల్బర్ వంటి చాలామంది విషయం ఒకెత్తు కాగా మిరెక్ విషయం ఒకెత్తు. ఇతను విప్లవ ద్రోహం చేశాడు కాబట్టి ప్రత్యేకంగా పేర్కొనడం లేదు. ద్రోహం చేయడానికి ఒక పరీక్షలో నిలబడగలగటం చాలదనే దానికి ఈ మిరెక్ నిదర్శనం. ధైర్యానికి మారుపేరుగా చెప్పుకున్న వ్యక్తి, స్పెయిన్ అంతర్యుద్ధంలో పాల్గొనేటపుడు తుపాకి గుండ్లకు జంకని వ్యక్తి, ఫ్రెంచ్ కాన్సన్‌ట్రేషన్ క్యాంపులో బాధలకు తలొగ్గని వ్యక్తి ఈ మిరెక్. కాని జర్మన్ పోలీసుల చేతిలో స్విచ్ చూసి (షాకులిచ్చేందుకు వాడేది) గజగజ లాడి పోయాడని రాశాడు ఫ్యూజిక్. ఆశయ బలం లేకపోతే ఏవిధంగా దిగజారి పోతారో ఇది మనకు తెలియచేస్తుంది.

కథ

పల్లెటూరు

-తమ్మెర రాధిక

"అమ్మా నీళ్ళు బాగా కాగబెట్టు స్నానానికి" అక్కడ్నించే గట్టిగా అరిచాడు కొడుకు. యమున ఆలోచనలో పడింది. హైదరాబాద్‌లో పిల్లలు స్కూలు బస్సు దిగటం ఆలీసెం ఇంట్లోకొచ్చి టిఫెనో అన్నమో తిని టీవీ ముందు కూలబడితే, ఎనిమిదింటి నుంచి పది పదకొండు గంటలవరకు హోంవర్కు చేసుకునేవారు. ఒకరి కొకరు మాట్లాడుకోవడం, సరదాగా ఎగరడం అన్నవి లేవు. స్కూలు వదలంగానే స్కూల్లోనే ప్రవేటు క్లాసులని ఆపడం వల్ల బైటి ప్రపంచం, ఆటలూ, చల్లని గాలీ ఆకాశం నక్షత్రాలు వాళ్ళకి సరిగా తెలియదు. ఆ రోజు స్కూలు నుంచి రాగానే హాయిగా ఆటలాడుతున్నారు. వాళ్ళ కళ్ళల్లో ఎంత ఆనందం? చెమటలు కారిపోతూ వుంటే రివ్వున పరిగెత్తుకొచ్చి తల్లిని కౌగలించుకున్నారు పిల్లలు.

కొత్తగా ఇల్లు తీసుకున్నా రమ్మంటే ఎలా వుంటుందోనని యమున ముందు భయపడింది పల్లెటూరు అని. పావుగంట ప్రయాణంలో పక్కనే బస్తీ వుంది. అక్కడ్నించి ఈ పల్లెకు రోజూ వచ్చి పోవచ్చునని ఆమె అభిప్రాయం. కొన్నాళ్ళు పల్లె వాతావరణంలో వుంటే పిల్లల ఆరోగ్యం బాగుపడుతుందని రాఘవ ఆలోచన. మొత్తానికి అతను ఇల్లు దొరకపట్టుకున్నాడు. ఊళ్ళోకి నాలుగు ట్రిప్పుల బస్సు వుంటుంది. అడపా దడపా ఆటోలు వెళ్తూనే వుంటాయి. ఊళ్ళో ఒక ఆరెంపీ, పాలకేంద్ర పాయింటూ రెండు గుళ్ళూ, చెరువు, ఇళ్ళల్లో నూతులూ, విశాలమయిన పెరళ్ళతో చాలా నచ్చింది రాఘవకు. బస్సు దిగి భర్త చెప్పిన గుర్తులు చూసుకుంది యమున. బస్సు దిగ్గానే ఎదురుగా పెద్ద చెరువు. గట్టు మీద గోపాలస్వామి గుడి, ఊడలు దిగిన మర్రిమాను కింద కొబ్బరికాయలూ, కాయగూరలూ పెట్టుకున్న మనిషి కనిపించింది. అక్కడికి వెళ్ళి "కొత్తగా వచ్చిన రాఘవ మాష్టారు ఇల్లు తీసుకున్నారు. ఎక్కడో తెలుసా?" అడిగింది. ఆ మాట కోసరమే చూస్తున్నట్టు ఓ పిల్లాడు,

"అమ్మగారూ నాకు తెల్సునండీ రండి" అంటూ ఆవిడ చేతిలోని సంచీ కోసం చెయ్యి చాపాడు.

"పర్లేదు ఇల్లు చూపించు ముందు" అంటూ కదిలింది. అక్కడికి దగ్గరే వుంది ఇల్లు. ముందు గ్రిల్ వున్న గదీ, తరువాత హాలూ పడగ్గదీ, వంటిల్లూ చుట్టూ ప్రహరీగా ముందు వైపు మట్టి గోడలూ, వెనుక వైపు కంపతో దడి కట్టారు. పక్కన వరుసగా ఇళ్ళు వున్నాయి. కొన్ని చాలా పురాతనమైనవి కూడా వున్నాయి.

"రా..రా.. ఇల్లెలా వుంది?" ఆమె చేతిలోని సంచి అందుకుని పక్కన పెడుతూ అడిగాడు రాఘవ. ఇల్లు కొంత వరకు సర్దించాడు. వంట వచ్చు కనుక భోజనం రెడీ చేసి వుంచాడు.

"ఇరుగూ పొరుగూ మంచి వాళ్ళలాగే వున్నారు యమునా. అందరూ అమ్మాయ్ ఎప్పుడొస్తుందీ అంటూ అడుగుతున్నారు. నేనే చెప్పాను. సామానంతా వచ్చి సర్దించాక వస్తుందని"

ఆ మాటకు నవ్వి ఊర్కుంది.

"మనకో పెద్ద దిక్కు కూడా వున్నార్లే. పక్కిల్లే! అదిగో మంచిగా మాట్లాడుకోవచ్చు" గోడ చూపిస్తూ అన్నాడు. యమున ఇల్లంతా కలియ తిరిగి వంటింట్లో కొచ్చి నిలబడింది. పెద్ద వంటిల్లు. అది వరకు గ్యాస్ గద్దె లేదు. వీళ్ళొచ్చి కట్టుకున్నదే! ఓ మూలకు బొగ్గుల కుంపటీ, ఇంకో మూలకు కట్టెలు ఉపయోగించి వండుకొనే రెండు పొయ్యిలు. పొగ పోవడానికి గొట్టం బైటికి వేసినట్టున్నారు.

"భలే వున్నాయి గదూ యమునా పొయ్యిలు... బొగ్గులు బానే దొరుకుతాయట బామ్మగారు చెప్పింది. పిందెలు నిండుగా వున్న మామిడి చెట్టూ నేరేడూ, నిమ్మ చెట్లూ వున్నాయి. ఇంటి ముందు సన్నజాజి పందిరీ, వేపచెట్టూ, గన్నేరు మొక్కా వున్నాయి. ఎంచక్కా కుంపటి మీద మామిడి కాయ పప్పు వండుకోవచ్చు. ఇన్ని చూసినా యమున మొహంలో ఏదో అసంతృప్తి.

"ఈ ఇల్లు ఇవ్వడానికి వాళ్ళు ఎన్నో సందేహాలు వ్యక్తం చేశారు తెల్సా"

"ఏం ఈ రాజమహల్లో మనబోటివాళ్ళకు అర్హత లేదా?" విసుగ్గా అంది.

ఆమె విసుగుని చూసి మారు మాట్లాడక డైనింగ్ టేబుల్ దగ్గరికి వెళ్ళాడు. యమున గిన్నెలమీది మూతలు తీసి చూసింది. గోంగూర పప్పు. కొత్త మామిడి ముక్కల పచ్చడీ... కనిపించాయి. ఆమెకెంతో ఇష్టం "ఎక్కడివి ఇవన్నీ" ఆశ్చర్యంగా అడిగింది.

"పక్కింటి బామ్మగారు" అన్నాడు.

తింటుంటే ఆమెకు మతి పోయిందా రుచికి. రాఘవ ఆ వూరి కోపరేటివ్ బ్యాంకుకు మేనేజరుగా వచ్చాడు. పల్లెటూరికి ప్రమోషన్ మీద రావడం అతనికి బాగుంటే, పిల్లలు చదువులు ఆగమవుతాయని ఆమెకు విచారంగా వుంది. అంతకు ముందు వాళ్ళు హైదరాబాద్‌లో వున్నారు. రాఘవకు ప్రమోషన్‌పై బాంకు వాళ్ళు ట్రాన్స్‌ఫర్ చేశారు ఈ ముని పల్లెకు. ఆమెకిష్టం లేదీ పల్లెకు రావడం.

"పిల్లల చదువులు పాడవుతాయి. అయినా ఎవరైనా వింటే నవ్వుతారు పట్నం నించి పల్లెకు రావడమేంటని. ఇక్కడ ఏం వుంటయ్యి? ఓ సినిమానా! షికారా షాపింగా హడవిడా? అంతా పిచ్చి కాకపోతే" అంటూ కొద్ది రోజులు గొడవ వేసుకుందతనితో. ప్రతీ రోజూ స్కూలు బస్సులో పిల్లలు వెళ్ళి రావాలి. పట్నంలో ఇల్లు తీసుకుంటే ఆయనే రోజూ బ్యాంకుకు పోయి వస్తే బాగుంటుందని ఆమెకుంది. రాఘవ పంతమే నెగ్గింది. ముందు వచ్చి ఇల్లు చూసి, తమకనుకూలంగా రిపేర్ చేయించి భార్యను పిలిపించాడు. మర్నాడు పిల్లల్ని తీసుకొని రమ్మనమని బావమరిదికి ఫోన్ చేశాడు.

తెల్లారింది. ఆ రాత్రి పిల్లలు పొద్దు పోయి వచ్చారు వాళ్ళ మామయ్యతో. ఇంకా లేవలేదు. రాఘవ ఐదు గంటలకంతా లేచి ఇవతల కొచ్చాడు. వస్తూ యమునను కూడా లేపి తీసుకొచ్చాడు. ఆసరికే వాకిలి చల్లి ముగ్గు పెట్టివుంది. పెండవాసన గమ్మత్తుగా వుంది.

"ఎవరు చల్లారు?" అంది.

"బామ్మగారు పనిమనిషిని మాట్లాడిందిలే" అన్నాడు. ఇంటి ముందు వేపపూత వాసన ఘాటుగా మత్తుగా వస్తోంది. చల్లటి గాలి శరీరానికి చక్కలి గిలి పెడుతోంది. నెత్తిమీద గంపలో ఒకతను వచ్చాడు.

"పాలు పట్టండమ్మగారు" అతని మాటలకు అయోమయంగా చూసింది. రాఘవకు కూడా ఈ అనుభవం గమ్మత్తుగా వుండి నవ్వొచ్చింది. చిన్నప్పుడు తమకే గేదెలుండేవి. కొన్నాళ్ళు కొంత మంది గేదెల్ని ఇంటి ముందు పెట్టి పితకడం సిటీలో చూశాడు. యమునకవేవీ తెలియదు. ఆమె చిన్నప్పటి నుండీ హైదరాబాద్‌లోనే వుంది. తలుపు తెరిచేసరికి పాల పాకెట్ గుమ్మం ముందు వుండటం మాత్రమే తెలుసు. భర్త నవ్వు చూసి లోపలికెళ్ళి గిన్నె పట్టుకొచ్చింది. అతను గంప దింపి శేరు చెంబుతో నిండుగా వున్న చెంబు తీసి గిన్నెలో పోశాడు.

"ఇంటి వెనక కూడా ఇద్దరు కూలీలను మాట్లాడి మట్టుగోడ పెడదాం. వెనకా ముందూ అంతా పెండతో అలికి పట్టెలు వేస్తారు. చాలా బాగుంటుంది. మా చిన్నప్పుడు మా ఇల్లు కూడా అలాగే వుండేది"

యమున విచిత్రంగా చూసిందతని వైపు. ఎంతో బిజీగా వుండేది హైదరాబాద్‌లో. ప్రతీరోజూ కుక్కర్ విజిల్స్, వాషింగ్ మిషన్ చప్పుడూ పిల్లలకు బస్ వస్తుందని వాళ్ళ హడావిడీ, రాఘవకు ఆఫీసుకు టిఫినూ, భోజనం అందాలన్న ఆరాటంతో నిమిషం తీరేది కాదు. ప్రొద్దుట పూట అసలు చల్లని గాలి ఎలా వుంటుందో, తెల్లారుజామున ఆరు బయట ఎలా వుంటుందో సరిగా తెలిసేది కాదు. ఆ అనుభవాలు ఏ నూటికో కోటికో. ఇప్పుడు వాటి దగ్గరకెళ్ళి నిలబడింది.

"నా పేరు పార్వతమ్మ. పల్లెటూళ్ళకెప్పుడూ రాలేదుట కదా నువ్వూ? నీకేం కావల్సి వచ్చినా నన్ను పిలూ చిటికిలో వస్తాను. సరేనా? ఇవిగో మా దొడ్లో కాసిన దొండకాయలు" అంటూ గిన్నెలో వేసుకొచ్చిన లేత దొండకాయలు ఇచ్చింది. "అబ్బాయి మధ్యాన్నం భోజనానికి వస్తాడు. కనుక వంటకు తొందర లేదు కదా! హాయిగా కుంపట్లో చేసుకో పప్పు" అంటూ సలహా ఇచ్చి వెళ్ళింది.

"ఆకు పచ్చని చెట్లల్లో చిరు చీకట్ల మధ్య తెల్లని చీరలో ఎంతందంగా వున్నావు?" అన్నాడు రాఘవ. ఆ మాటలకు నవ్వుకుంటూ లోపలికెళ్ళింది. ఈ మధ్య కాలంలో అతని నోటి మీంచి ఇంత హాయి అయిన మాట రాలేదు. ఎంతసేపూ వురుకులు పరుగులు రాత్రి ప్రకృతిలో ఇలా వుండటం ఇదే మొదలు.

"నా పేరు పార్వతమ్మ. పల్లెటూళ్ళకెప్పుడూ రాలేదుట కదా నువ్వూ? నీకేం కావల్సి వచ్చినా నన్ను పిలూ చిటికిలో వస్తాను. సరేనా? ఇవిగో మా దొడ్లో కాసిన దొండకాయలు" అంటూ గిన్నెలో వేసుకొచ్చిన లేత దొండకాయలు ఇచ్చింది. "అబ్బాయి మధ్యాన్నం భోజనానికి వస్తాడు. కనుక వంటకు తొందర లేదు కదా! హాయిగా కుంపట్లో చేసుకో పప్పు" అంటూ సలహా ఇచ్చి వెళ్ళింది. యమునకు హైదరాబాద్‌లోని పరిస్థితి గుర్తొచ్చింది. తామున్న అపార్ట్‌మెంటులో ఎవరెవరో కూడా సరిగా తెలియదు. రాఘవ రావడం ఆలస్యమయినా పిల్లలతో ఒక్కతే బిక్కు బిక్కు మనుకుంటూ తలుపులు మూసుకొని కూర్చోవాల్సి వచ్చేది. ఇరుగూపొరుగూ అంటూ ఎవ్వరూ వుండేవారు కాదు. ఒంటరి తనంతో వేగలేక పిల్లలతో పాటు తనూ స్కూల్లో టీచరుగా చేరింది. దాంతో క్షణం తీరిక లేక ప్రాణం విసిగి వేసారి పోయేది.

రాఘవ టీతాగి తాపీగా పన్లు చేసుకొని బ్యాంకుకు వెళ్ళిపోయాడు. పిల్లల్ని తయారు చేసి బస్సు ఎక్కించాక యమున ఖాళీగా వుండిపోయింది. ఇంటి ముందుకొచ్చినా, దొడ్లోకి పోయినా కాళ్ళకు నేల తగుల్తా ఒంటికి చల్లని గాలి వస్తూ చెట్ల కొమ్మలు శరీరానికి రాసుకుంటుంటే గమ్మత్తుగా వుంది.

పదిగంటలవుతుండగా

"అమ్మా నేను బ్యాంకులో ఊడుస్తనండీ రోజూ. సార్ చెప్పిండు ఇంటి దగ్గర బట్టలుతికి రమ్మనమని" అందో ఆడమనిషి. యమున ఇచ్చిన గుడ్డలన్నీ బావి దగ్గర వేసుకొని ఉతుక్కుంటూ మాట్లాడుతున్నది. బావికి కింద కూర్చొని వింటూ ఇటువంటి రోజు ఒకటి వస్తుందని ఊహించిందా తన జీవితంలో అనుకుంది.

పదకొండింటికి వంట చేసి, పూజ చేసుకుంది. పూజకు ఇంటి ముందు పూలు కోసుకుంది. రాఘవ వచ్చాక ఇద్దరూ ప్రశాంతంగా భోజనం చేశారు.

'ఇంటి ముందొక బల్ల వేసుకుంటే సాయం కాలం పూట కాసేపు కూర్చోవచ్చు. రాత్రిపూట కరెంటు పోయినపుడు వెన్నెల్లో చెరువును కాలక్షేపం చెయ్యవచ్చు" అన్నాడు.

"కరెంటు పోతే ఎట్లా? దోమలూ అవీ. అమ్మో పిల్లలకు జ్వరాలు అవీ రావూ" కంగారుగా ప్రశ్నించింది.

"పగలంతా చార్జింగ్ చేసుకోవచ్చు. ఆ లైట్లే రాత్రిపూట వేసుకుందాం. హైదరాబాద్‌లో మాత్రం పవర్ తీసివెయ్యడం లేదూ! అప్పుడు బైటికి రాలేక లోపల కూర్చోలేక భయంతో ఎంత విసుగ్గా గడిపాం. ఒక్క ఎండాకాలంలో మాత్రమే పవర్‌తో కాస్త ఇబ్బంది" అన్నాడు. రెండు గంటలకు టీతాగి వెళ్ళిపోయాడు. యమున ఒక గడియ కునుకు తీసి వాకిట్లోకి వచ్చింది. ఆమె అలికిడి విని ఇరుగూ పొరుగూ వచ్చారు. ఎక్కడ కూర్చోమనాలో అర్థం కాలేదు. బామ్మగారు వచ్చి చూసి

"రండి అరుణా, కాంతం. మా బల్ల ఖాళీగా వుంది" అంటూ పట్టుకొచ్చారు. కొంత మంది బల్లమీద కూర్చున్నారు. అంతా ఆమెని భయంగా ఆరాధనగా చూస్తూ మాట్లాడుతుంటే గర్వంగా ఫీలయ్యింది. ఇంతవరకూ ఏ మేనేజరూ ఇక్కడ కాపురం వుండలేదుట. రోజూ వచ్చిపోయే వాళ్ళేగానీ ఆడాళ్ళూ పిల్లలూ ఎప్పుడూ లేరుట. ఏం కావాలన్నీ వెంటనే చేసి పెడతామని వాళ్ళు హామీలు ఇస్తుంటే తల వూపింది చిరునవ్వుతో.

గతంలో ఒకసారి రాఘవ బ్యాంకునుంచి ఇంటికొచ్చి భోంచేశాక హఠాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయాడు. అప్పుడు రాత్రి ఎనిమిది గంటలైంది. యమున భయంతో అపార్టుమెంటులోని ఎవరి డోర్ తట్టినా తలుపులే తీయలేదు. లిఫ్ట్‌లో కిందికి పోయి వాచ్‌మెన్‌కు చెప్తూ ఏడ్చింది. అతను వెళ్ళి ఆటో తెచ్చాడు. ఆపూటకు గండం గడిచింది. మర్నాడు ఎదుటి పోర్షన్ వాళ్ళు తలుపు తీసి రాత్రి ఏం జరిగిందని అడిగి

"అయ్యో అట్లా అయ్యిందని చెప్తే తలుపులు తీద్దుం, ఏ దొంగలో అనుకున్నాం. అయినా మీ ఇంట్లోంచి మాకు ఫోన్ చెయ్యాకపోయారా?" అంటూ ప్రకటించిన సానుభూతి గుర్తుకు వచ్చింది. ఎందుకో కళ్ళలో సన్నని నీటి పొర.

సాయంకాలం దాకా ఏదోటి మాట్లాడుకుంటూనే వున్నారు. స్కూలు బస్సు రాగానే ఎవరిదోవన వారు వెళ్ళిపోయారు. సాయంకాలం రాఘవ తన వెంబడి ఇద్దరు మనుషుల్ని తీసుకొచ్చాడు ఇంటికి. ఇంటిపక్కనున్న ఖాళీ స్థలమంతా పారతో చెక్కి శుభ్రం చేశారు. నడి మధ్యలో గుంజలు పాతించి నెట్ కట్టించాడు. షటిల్ కోర్టు రడీ! అది చూసి పిల్లలు కేరింతలు కొట్టారు. వాళ్ళ సంతోషం హద్దులు లేని ఆనందం ఇవ్వాళే తొలిసారిగా చూస్తోంది. ముందే బ్యాట్‌లు తెప్పించినట్టున్నాడు. తండ్రీ కొడుకులు ఆట మొదలు పెట్టారు.

"అమ్మా నీళ్ళు బాగా కాగబెట్టు స్నానానికి" అక్కడ్నించే గట్టిగా అరిచాడు కొడుకు. యమున ఆలోచనలో పడింది. హైదరాబాద్‌లో పిల్లలు స్కూలు బస్సు దిగటం అలీసెం ఇంట్లోకొచ్చి టిఫెనో అన్నమో తిని టీవీ ముందు కూలబడితే, ఎనిమిదింటి నుంచి పది పదకొండు గంటలవరకు హోంవర్కు చేసుకునేవారు. ఒకరి కొకరు మాట్లాడుకోవడం, సరదాగా ఎగరడం అన్నవి లేవు. స్కూలు వదలంగానే స్కూల్లోనే ప్రవేటు క్లాసులని ఆపడం వల్ల బైటి ప్రపంచం, ఆటలూ, చల్లని గాలీ ఆకాశం నక్షత్రాలు వాళ్ళకి సరిగా తెలియదు. ఆ రోజు స్కూలు నుంచి రాగానే హాయిగా ఆటలాడుతున్నారు. వాళ్ళ కళ్ళల్లో ఎంత ఆనందం? చెమటలు కారిపోతూ వుంటే రివ్వున పరిగెత్తుకొచ్చి తల్లిని కౌగలించుకున్నారు పిల్లలు. తొలిసారిగా ఆ జలంలోని ఆత్మ సౌందర్యాన్ని ఆరోగ్య భాగ్యాన్ని ఆస్వాదించింది. అదంతా చూస్తోంటే యమున హృదయం ఆనంద డోలికల్లో ఓలలాడింది.

★

సీరియల్



జరిగిన కథ:

ఎప్పటిలాగే ఆరోజుకూడా బొగ్గు గనిలో పనిచేస్తుంటాడు చంచల్ కుమార్. అతనికి అనుకోకుండా బొగ్గు ముక్క తగిలి నుదిటికి గాయమౌతుంది. రక్తం విపరీతంగా కారుతుండడంతో తోటి కార్మికులంతా వచ్చి చేరతారు. విషయం తెలుసుకున్న మైనింగ్ సర్దార్ అక్కడికి వచ్చి బతికే వున్నాడుగా. గొడవెందుకని కసిరి అందర్నీ పంపించేస్తాడు. అంత గాయమైనా విశ్రాంతి తీసుకునే అవకాశం కూడా అతనికి లేకపోతుంది. అసలు ఆరోజు తొట్టె నిండా బొగ్గు నింపగలమా? లేదా? అనుకుంటుండగా... గనిలో పెద్ద పెళ్ల ఒకటి విరిగి కింద పడుతుంది. ఆ తర్వాత...

గని

మూలం : **కె. చిన్నప్పభారతి**

అనువాదం : **వి. వెంకటేశ్వర**

(మూడవ భాగం)

చంచల్‌కుమార్‌కూ, ఇతరులకూ తొట్టె నింపగలమన్న నమ్మకం కుదిరింది. ఆరోజు కూలికి ఢోకా లేదని ధీమా కలిగింది. అణువణువునా మైకం కమ్ముతోన్న దేహానికి, పెద్దబండలా దొర్లుకుంటూ వచ్చిన బొగ్గు జీవశక్తిని ప్రసాదించింది. 'గాయం వల్లనో, నరాలు పట్టేయడం వల్లనో కుంటుతూ నడుస్తోన్న వాడికి హఠాత్తుగా ముక్కుతాడు తెంచుకొని పరిగెత్తుతోన్న ఎద్దు ఎదురొస్తే, బాధంతా ఆవిరై పోయి ఎక్కడ లేని శక్తితో గుర్రంలా పరుగెత్తుతుంది' అన్నట్టుంది వాళ్ళ పరిస్థితి. అలసటనెలా మరచిపోయారో తెలియదు! యంత్రాల్లా పనిచేస్తోంటే తొట్టె నిండింది.

తొట్టెను తాడుకు బిగించారు. గంట మోగించడం ద్వారా తొట్టె బొగ్గుతో నిండి, సిద్ధంగా ఉందని తెలియజేశారు. పైనుంచి విద్యుత్తు నిచ్చెనను గనిలోకి దించినట్టు మరో గంట ద్వారా వర్తమానం అందింది. నిచ్చెన రాగానే బొగ్గులతో నిండిన ఇనుపతొట్టెను దానికి కట్టారు. పై అంతస్తుకు ఈ విషయం చేరవేశారు. "తొట్టెను పైకి లాక్కుంటాం" అని చెబుతున్నట్టుగా పై అంతస్తులోని కార్మికులు గంట మోగించారు. ఇలా ఒక్కోగనిలోని బొగ్గులు నిండిన తొట్టెలూ, ఖాళీ తొట్టెలూ పైఅంతస్తుకు చేరడం, దిగడం. ఇనుప గొలుసులతో పెనవేసిన ఆ నిచ్చెనల్ని యంత్రచక్రాల మీదగా తిప్పుతున్నారు. నిచ్చెనలు గనిలోకి వెళుతున్నప్పుడు... బయటకు వస్తున్నప్పుడు పిడుగు పడుతున్న శబ్దంతో పైకప్పును అదరగొడుతున్నాయి.

ఉదయం షిఫ్టు పూర్తయ్యింది. రాత్రి షిఫ్టు పని మొదలు కానుంది. పుట్టలోంచి బయటకువచ్చే పురుగుల్లా గని గుహల్లోంచి నల్లని ఆకారాలతో బయటికి వస్తున్నారు కార్మికులు. రాత్రి షిఫ్టులో పనిచేయడానికి వచ్చిన కార్మికులు టోపీ దివ్వె గదిలోకి వెళ్లి తాము వేసుకువచ్చిన బట్టలు విప్పేసి, నిక్కరూ బనీనూ ధరించి, తలదివ్వే, నడుముకు బ్యాటరీపెట్టె కట్టుకొని, గనిలోనికి చేరవేసే నిచ్చెన కోసం నిరీక్షిస్తున్నారు.

సువిశాలమైన గనుల పైభాగమంతా చెట్టుచేమలతో నిండి వుంది. పాపిటలా ఉన్న సన్నటి దారి పట్టి వెళ్ళుతున్నారు. త్వరలో ఇళ్ళు చేరాలనుకొంటున్న వాళ్ళు, అనైతిక సంబంధం పెట్టుకునే వాళ్ళూ, డబ్బుకు సుఖాన్ని కొనుక్కునే వాళ్ళూ కూడా అదే బాట పట్టారు. సైకిళ్ళ మీద వెళ్లే వాళ్ళూ, దృష్టి మాంద్యం ఉన్న వాళ్లూ చుట్టుదారయినా మట్టిబాట మీద వెళుతున్నారు.

చీకటి గుహల్లోంచి బయటికి వచ్చిన వాళ్లని వెన్నెల ఆహ్లాద పరిచింది. మబ్బులతో దాగుడుమూతలాడుతున్న చందమామ, పొలాలూ, చెట్టు చేమలు ఓ క్షణం దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. మళ్లీ అంతలోనే ముదురుపచ్చ రంగు బట్టలు ధరించినట్లు కనిపిస్తున్నాయి. నది, కాలువ, గుడిసె, మేడ, కొండ, మట్టి దిబ్బ ఇలా అన్నింటినీ సృష్టించేదీ, ధ్వంసంచేసేదీ తానే అన్నట్టుగా మేఘాల మధ్య చంద్రుడి కళలు.

మండుహాజీ ఓ గని కార్మికుడు. లావుపాటి పెదవులు, పెద్ద ముక్కు, విశాలమైన నుదురు, భారీ శరీరం. అతనికి ఓ అమ్మాయి, ఓ అబ్బాయి ఉండేవాళ్ళు. చదువుసందెలు లేవు. ఆలనాపాలనా లేదు. కొండవాగుల్లోనో, అడవిలో పొదరిళ్లలోనో ఆపదల పాలు కారాదన్న ఉద్దేశ్యంతో వాళ్లను బడికి పంపాడు. చేనును కాపాడే కంచెలా, వాళ్ళకు కాపలా ఆ బడే. మండుహాజీ భార్య పేరు శ్యాందులారీదేవి. ఆమెకు నలభై ఏళ్లు. భర్తకన్నా ఐదేళ్ళు చిన్నది. పొడవుగా సన్నగా ఉంటుంది. ఆమె దేహంతో సంబంధం లేకుండా వాచిపోయిన తల, కళ్లలోని వెలుగే ఆమెకు ప్రాణం ఉన్నదనటానికి ప్రమాణం. మండుహాజీ, గనుల పైనున్న మైదానంలో బొగ్గుని సేకరించే శ్యాందులారీ దేవి, చంచల్‌కుమార్, మరి కొందరు వృద్ధులూ మట్టి దారమ్మట నడుస్తున్నారు. భూమిని స్పృశించని చీకటి. జన సంచారాన్ని చూసి కాబోలు, ఇంకా కాసేపు ఉందామనుకొంటోంది వెలుతురు.

ఇంటి ముఖం పట్టేటప్పుడు మేకలకు రాత్రికి మేతగా లేత కొమ్మల్ని కోసుకెళ్లడం మండుహాజీ దినచర్యలో భాగం. 'నేను మేకలకు ఆకులు తెస్తాను. మీరు వెళుతూ ఉండండి' అని చెప్పి అతడు ఆదారి నుంచి వైదొలగాడు.

2

రెండు రోజులుగా కాపలా కాస్తోన్న మగకుక్క ఆడకుక్కను వెదుకుతూ పారిపోయింది. రేయింబవళ్లు వీధుల్లోనూ, మైదానాల్లోనూ ఆడకుక్కల కోసం పోట్లాడుకొంటూ మగకుక్కలు చేస్తోన్న కర్ణకఠోరశబ్దం నిద్రనూ, ఆలోచనలనూ చెడగొడుతోంది. కుక్క కాపలా కాయకపోవడం వల్ల చంచల్‌కుమార్ మేకలకు కాపలాగా కొట్టంలో పడుకొన్నాడు. ఆకులతో కప్పబడిన పశువుల కొట్టంలో మేకలు నెమరేస్తోన్న చప్పుడు వినిపిస్తోంది. ఎలుకలు ఇటూ అటూ తిరుగుతున్నాయి. మురికీ, పాల వాసనా, మూత్రం కలగలసిపోయిన మేకల దేహాల్లోంచి వెగటు పుట్టించే కంపు, దోమల సంగీతం. మంచమెక్కి, ఒకదాని మీద మరొకటి

గెంతుతున్న మేకపిల్లల చిలిపిచేష్టలు. గరుకైన నాలుకతో మొహాన్నీ, చెవుల్నీ నాకుతూ శరీరాన్ని జలదరింపజేస్తున్నాయి. అసలే అలసిపోయిన శరీరాన్ని మరింత బాధ పెడుతున్నట్టు కాలిగిట్టలతో తొక్కుతున్నాయి. అతడు బాధను భరించలేకపోతున్నాడు. గనిలో పనిచేస్తున్నప్పుడు తగిలిన గాయానికి కాపడం పెట్టినా, మందు ఇచ్చినా నొప్పి తగ్గలేదు. అలాగే ఉంది. కాస్త ఆదమరచి నిదురించడం కోసం గుడిసెలోకి వెళ్ళిపోదామనుకొన్నాడు. అయితే ఈ దరిదాపుల్లోనే తిరుగుతోన్న నక్కలు వచ్చి, మేకల్ని కబళించుకు పోతాయేమోనన్న చింతవల్ల ఆ ఆలోచన మానుకొన్నాడు. మేకల్ని మంచం పైనుంచి తరిమేసి లేచి కూచున్నాడు.

నడవలేని ముసలివాళ్ళను వాళ్ల మానానికి వాళ్లను వదిలి వెళ్ళిపోయారు. ముసలివాళ్ళు ఇంట్లో అంతో, ఇంతో మిగిలిన ధాన్యపు గింజల్ని కొద్దిగా తిని, నీళ్ళు తాగేవాళ్ళు. అవి కాస్తా ఖాళీ అయ్యాక, గుడ్డపేలికల్నీ, కాగితం ముక్కల్నీ, పెంకు ముక్కల్నీ తిని కాళ్ళూ, చేతులూ, కడుపూ వాచిపోగా వీధుల్లోనూ, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న గుడిసెల్లోనూ జీవచ్ఛవాల్లా పడివున్నారు. ఒక పూట తిండికోసం మగవాళ్ళు సిగ్గూ, శరం విడిచి తమ కుటుంబంలోని భార్యల్నీ, స్త్రీలనూ వ్యభిచారంలోకి దించుతున్నారు.

ఎలుకల్ని పట్టుకొని మింగడం కోసం కొన్ని సందర్భాల్లో గుడిసె చూరుల్లోకి పాములు ఎగబడుతుంటాయి. గబగబా పరుగెత్తుతున్న ఎలుకల్ని పట్టుకోవడం కోసం పాములు చరచరా పాకుతూ, ఒక్కోసారి పట్టుతప్పి కింద పడిపోతుంటాయి. చంచల్‌కుమార్ కూచున్న మంచం మీద ఓ పాము అలా పడి, చకచకా వెళ్ళిపోయింది. ఇలాంటి ఘటనలు ఆ గుడిసెల్లో సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో పాములు చాపల కిందికి చేరి చుట్టుకొని పడుకొంటాయి. మనుషులు నిద్రతో కదిలినప్పుడు, అవి కూడా మెలికలు తిరిగి భయం కలుగజేసి పారిపోతాయి. ఎక్కువగా నీటిపాములే వస్తుంటాయి. అరుదుగా విషసర్పాలు కూడా వస్తాయి. అలాంటప్పుడు కొందరి అల్ప ప్రాణాలు వాటికి సమర్పింపబడతాయి.

పాము మంచంమీద పడడంతో చంచల్‌కుమార్‌కు నిద్రమత్తు వదిలింది. పొద్దున లేవగానే పనికి పోవాలి. రాత్రి షిఫ్టు అయితే బాగుండేది, గాయానికి చికిత్స చేయించుకొనే వెసులుబాటు దొరికేది. ఒంటినొప్పి కూడా తగ్గేది. గనిలోంచి రాగానే తలపై అయిన గాయం మీద కిరోసిన్ రాశాడు. తర్వాత కాపడం పెట్టుకొన్నాడు. తర్వాత రోజు కూడా ఇలా చేస్తే, నొప్పి తగ్గి పనిచేయడానికి కావలసిన చురుకుదనం వచ్చేస్తుంది.

మొట్టమొదట గనిలో పనిచేయడానికి వచ్చినపుడు అతనికి పద్దెనిమిదేళ్ళు. అప్పుడు కూడా బొగ్గుగనులు ప్రభుత్వానికి చెందినవి కావు. వ్యక్తులకు చెందినవే. వాళ్ళు గనుల్ని కొన్ని భాగాలుగా విడగొట్టి తవ్వకం పనుల్ని కాంట్రాక్టర్లకు అప్పగించే వారు. జలాలూరుతున్నట్టు గని యజమానుల ఇళ్ళ నిండా ధన ప్రవాహం. ఇక కాంట్రాక్టర్ల దగ్గర పనికి చేరడమంటే బానిసత్వాన్ని అంగీకరించడమే.

ఒక వ్యక్తి ఒక రోజుకు ఒక టబ్బునిండా బొగ్గు తవ్వి పోయాలి. కూలి ఒకటింబావు రూపాయి. యజమాని బొగ్గును దాని స్థాయిని బట్టి విభజించి టన్ను ముప్పై రెండు రూపాయల నుంచీ ముప్పై రూపాయలదాకా విక్రయిస్తాడు. ఒక టబ్బులో ఒక టన్ను బొగ్గు పడుతుందని భావిస్తారు. అయితే నిజానికి ఒక టబ్బుల్లో రెండు టన్నులు పడతాయి. కానీ అడిగే నాథుడెవరు? యాజమాన్యం గురించి సంశయం వెలిబుచ్చడం ఎవడి తరం? అలా సందేహించడమంటే యాజమాన్యం అసత్యాలు వర్ణించి దొంగతనానికి పాల్పడుతున్నట్టు చాటి చెప్పడం కాదా! ఒక కూలివాడు యాజమాన్యాన్ని 'మీ దగ్గరా మీ బృందం దగ్గరా సత్యం చేదు' అని నిలదీయడం సాధ్యమయ్యే పనేనా? ఆ మేరకు కొద్ది పాటి సంకేతం ఇచ్చినా బతకనిస్తారా? అలాంటి ప్రశ్న అడగడానికి గానీ, సందేహించడానికిగానీ వాళ్ళకు స్వాతంత్ర్యం లేదు. వాళ్ళకు స్వతంత్రంగా ఆలోచించడం నేర్పడం అంత సులభం కాదు. ఊహ తెలిసినప్పటి నుంచీ వాళ్ళకు బోధింబడిందల్లా విధి బలీయమైనదనీ, దాన్ని అనుసరించే వాళ్ళ జీవితాలు అమరి ఉన్నాయనీ కదా? పేదరికం, ఆకలి, రోగం, నిరుద్యోగం, ఇవ్వన్నీ పూర్వజన్మ పాపాల ఫలితాలే! ఈ 'సత్యాన్ని' గ్రహించి ఓర్పు వహించాలి. కష్టాల్ని సహించాలి అన్నదే భగవంతుడి ఆదేశం అని కదా వాళ్ళకు బోధింపబడింది. ఇదంతా సరికాదన్న అవగాహన కలిగించడం అంత తేలికైన పనా?

యాజమాన్యం కార్మికుల కోసం ఒక్క పూరిగుడిసెను కూడా ఇవ్వలేదు. గనులకు దగ్గరగా 150 అడుగుల విస్తీర్ణంతో గుడిసె వేసుకోవడానికి మాత్రం అనుమతించారు. అనుకొన్నప్పుడు గెంటేయవచ్చు. గనులతో పనిచేస్తున్నారన్న మాటే గానీ, సంచార జీవితం గడుపుతున్న వాళ్ళకన్నా హీనంగా బతుకుతున్నారు. అనివార్య కారణాల వల్ల వాళ్ళు దాన్ని స్వీకరించారు. ఈ పని కాస్తా వద్దని వెళ్ళిపోతే భద్రత లేని ఉపాధి, నామమాత్రపు కూలి వెక్కిరిస్తాయి. గుడ్డిలో మెల్ల మేలు కదా! అందుకే వాళ్ళు గనిలో పనిచేయడానికి కుదురుతున్నారు.

ధనబాద్, రాణీగంజ్, అసన్‌సోల్ ప్రాంతాల్లో భూమికి అట్టడుగున ఉన్న బొగ్గును తవ్విపోయడం కోసం తమ రెక్కల కష్టం తప్ప మరే ఆస్తీ లేని బీదలు వందల సంఖ్యలో బెంగాల్, బీహార్, ఒరిస్సా, రాష్ట్రాల నుంచి వచ్చి చేరిపోతున్నారు. గోరఖ్‌పూర్, ఒరిస్సాలను చెందిన కార్మికులు సిద్ధహస్తులుగా పేరొందారు. గోరఖ్‌పూర్ కార్మికులు మట్టిని తవ్విపోయడంలో ప్రవీణులు కాగా, ఒరిస్సా కార్మికులు బొగ్గును బయటికి చేరవేయడంలోనూ, మట్టిని చదును చేయడంలోనూ ఆరితేరిన వాళ్ళు. ఇతర ప్రాంతాలకు చెందిన కార్మికులు వీళ్ళతో జత కలిసి జట్లు జట్లుగా పనిచేయడానికి సిద్ధపడుతుంటారు.

చరచరా కదిలి వెళుతున్న పామును పట్టుకొని, చుట్టూ ఓ తిప్పు తిప్పి దూరంగా విసిరేయాల్సిన ప్రాయం! కానీ బతుకు బరువుకు ఒరిగిపోయి, క్షుద్బాధ తీర్చుకోవడం కోసం లేతప్రాయంలోనే గనిలో పనికి కుదురుకోవాల్సి వస్తుంది. పల్లెలో విపరీతమైన కరువు. మనిషి తన ఆహారంగా స్వీకరించదగిన అన్ని వస్తువులూ, ప్రాణులూ నశించాయి. మనిషి తినలేని వస్తు, ప్రాణజాలం కూడా అంతరించింది. తమకంటూ ఆస్తిపాస్తులేమీ లేని బీదాబిక్కీ కరువు బారిన పడకుండా తప్పించుకోవడం కోసం ఊరొదిలి వలసబాట పట్టారు. నడవలేని ముసలివాళ్ళను వాళ్ల మానానికి వాళ్లను వదిలి వెళ్ళిపోయారు. ముసలివాళ్ళు ఇంట్లో అంతో, ఇంతో మిగిలిన ధాన్యపు గింజల్ని కొద్దిగా తిని, నీళ్ళు తాగేవాళ్ళు. అవి కాస్తా ఖాళీ అయ్యాక, గుడ్డపేలికల్నీ, కాగితం ముక్కల్నీ, పెంకు ముక్కల్నీ తిని కాళ్ళూ, చేతులూ, కడుపూ వాచిపోగా వీధుల్లోనూ, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న గుడిసెల్లోనూ జీవచ్ఛవాల్లా పడివున్నారు. ఒక పూట తిండికోసం మగవాళ్ళు సిగ్గూ, శరం విడిచి తమ కుటుంబంలోని భార్యల్నీ, స్త్రీలనూ వ్యభిచారంలోకి దించుతున్నారు. ఈ స్థితిలో చంచల్‌కుమార్ తన ఇంటిని వదిలిపెట్టి, గనుల దగ్గరికి వచ్చాడు. పనిలో నైపుణ్యం సంపాదించడానికి ముందు కొద్దికాలం అతడు శ్రమకు ఫలితంగా రొట్టె మాత్రం ఇచ్చేవాళ్ళు. పనిలో ఇంకా నైపుణ్యం రానప్పుడు, మైనింగు మేస్త్రీ పెద్ద కొరడాతో పిర్రలమీదా, వీపుమీదా తెగబాదేవాడు. తల పైకెత్తి చూడకుండా తమ దుఃఖాన్ని, ఆక్రోశాన్ని వెలిబుచ్చకుండా, ఊపిరి బిగబెట్టి పనిచేసుకుపోవాలి. మానవ సహజమైన స్పందనలేవైనా కనబరుస్తున్నట్టు ఛాయామాత్రంగా తెలిసినా చాలు, ఆ రాత్రంతా గుహలోనే గడపాల్సి ఉంటుంది. అదైనా తిండి లేకుండా. మరుసటి రోజు పొద్దున కుక్కలు కూడా ముట్టని రొట్టెముక్కలు పడేస్తారు. తమ దగ్గర పనిచేసే కార్మికులు మానవీయ స్పందనలేవీ లేని జడ పదార్థాలుగా పరిణితి చెందాలని ఆశిస్తారు. యాజమాన్యం వారు విపరీత లాభాలవేటలో తమకు ఏ ఇబ్బందీ కలగకుండా ఉండాలంటే కార్మికులను చైతన్యహీనులుగా తయారు చేయడం ఎంతైనా అవసరం.

అక్కడికి వచ్చి, అంత ఇంత పని నేర్చుకుని కార్మికులు పనిభారాన్ని, చిత్రహింసనూ భరించలేక మరో చోటకి వెళ్లిపోదామని అనుకోడానికైనా వీలు లేదు. మోసపూరితంగా ఏదో నింద మోపి, తట్టుకోలేని బాధకూ, కఠిన శిక్షకూ లోనవుతారు. కొన్ని సందర్భాల్లో అయితే, గని లోపలే కొట్టి చంపేసి మట్టి పూడుకుపోవడంతో మరణించాడని ప్రకటించి, శవాన్ని బంధువులకు అప్పగించేస్తారు. అంత్యక్రియలకు పదో, పరకో పారేసి తమ బాధ్యత వదిలించుకొంటారు.

(ఇంకావుంది)

ఆరోగ్యం



మెదడులో ఏ సమాచారం నిక్షిప్తం చేస్తామో అదే నిల్వ వుంటుంది. తర్వాత మనకు కావాల్సినప్పుడు ఆ సమాచారాన్ని మనకు అందిస్తుంది. ఏ భాష అయినా నేర్చుకోవడానికి మాట ముఖ్యం. మాట అర్థం కావాలంటే ఎదుటి వారు మాట్లాడేది వినిపించాలి. వినడం వల్ల భాష నేర్చుకుంటాం. వినికిడి శక్తి లేకపోతే భాష నేర్చుకోవడంలో వెనకబడతారు. స్కూల్లో టీచరు చెప్పే పాఠాలు సరిగా అర్థం కావు. చెప్పేది వినపడకపోవడంతో వీరు మూగవారుగా మారే అవకాశముంది. ఈ రెండు సమస్యలకు సరైన చికిత్స చేయకపోవడం వల్ల వారు మానసికంగా దెబ్బతినే అవకాశముంది. అసలు వినికిడి శక్తిని ఎందుకు కోల్పోతారు? కారణాలేంటి? అసలు వినికిడి శక్తి వుందా లేదా? అనేది తెల్సుకోవడానికి ఎలాంటి పరీక్షలు చేస్తారు? పరీక్షా విధానం ఏంటి? అనే విషయాలు గత వారం తెల్సుకున్నాం. మరి ఆ సమస్య వున్నవారికి వినికిడి యంత్రం ఎప్పుడు అవసరమౌతుంది? సమస్య నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి వివరాలు ఈ వారం తెల్సుకుందాం.

చిన్నారులు మళ్లీ వినగలుగుతారా?

వినికిడి యంత్రం ఎప్పుడవసరం?

చెవి నిర్మాణంలో ఇతర సమస్యలున్నా వినికిడిశక్తి కల్పోతారు. ఆరో నెలలోనే వినికిడి శక్తి లోపాన్ని గుర్తించి చికిత్స చేయాలి. చెవి మామూలుగా వుండి ఆరు నెలల్లోపు తీవ్రమైన వినికిడి శక్తిలోపం వుంటే వినికిడి యంత్రం ఇస్తారు. దీన్ని ఆరు నుంచి ఎనిమిది నెలలు పెట్టుకోవాలి.

అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లాసిఫికేషన్ వినికిడి శక్తికి సంబంధించి నియమావళిని రూపొందించింది.

0-20 డెసెబల్స్ నార్మల్, 20 నుంచి 30 డెసిబల్స్ మైల్డ్ ,30 నుంచి 45 మోడరేట్, 45 నుంచి 60 డెసిబల్స్ మోడరేట్ టు సివియర్, 60 నుంచి 70 సివియర్, 70 నుంచి 90 ప్రొపౌండ్, 90 కన్నా ఎక్కువ మోర్ ప్రొపౌండ్

డా॥ కెవిఎస్ఎస్ఆర్‌కె శాస్త్రి,
ఇఎన్‌టి వైద్య నిపుణులు,
యశోద హాస్పిటల్,
సోమాజిగూడ,
హైదరాబాద్.
ఫోన్ : 9848046437

60 నుంచి 90 డెసిబల్స్ కన్నా ఎక్కువ వుంటే కాక్లియర్ ప్రక్రియ ద్వారా వినికిడి శక్తి తిరిగి తీసుకొస్తున్నారు. కాక్లియర్ ఇంప్లాంట్ అంటే కాస్మొటిక్ ప్రకియ కాదు. అన్ని సమస్యలకూ ఇదీ పరిష్కారం కాదు. ప్రొపౌండ్ వినికిడిశక్తి లోపం వున్న పిల్లలకు మాత్రమే ఇది అవసరం. ఏడాది నుంచి మూడేళ్ల మధ్యలో ఈ ఆపరేషన్ చేయించాలి. దీనివల్ల మళ్లీ వినిపించే అవకాశముంది. దీనికి ఏడు లక్షల నుంచి 12 లక్షల దాకా ఖర్చు అవుతుంది. ఆరోగ్యశ్రీ పథకంలో కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స అందుబాటులో వుంది. అయితే కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చడం ప్రధానం కాదు. రీహాబిలిటేషన్ (సర్జరీ తర్వాత అవసరమయ్యే చికిత్స) చాలా ముఖ్యం. కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయడమే కాక రీహాబిలిటేషన్ చేసే ఆడియాలజిస్ట్, స్పీచ్ థెరపిస్ట్ బృందం వుండాలి. సర్జరీకి మూడు నెలల ముందు, తర్వాత ఆరు నెలల నుంచి ఏడాది పాటు శిక్షణ పొందాలి.

60 డెసిబల్స్‌లోపు వినికిడి శక్తి లోపం వున్న వారు నాణ్యమైన వినికిడి యంత్రం పెట్టుకోవాలి. ఖర్చు భరించలేని వారికి ప్రభుత్వం, చాలా స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా ఈ యంత్రాలను అందిస్తున్నాయి. వీటి వల్ల పిల్లల్లో వినికిడి శక్తి పెరుగుతుంది. బధిరులుగా మారకుండా వుండే అవకాశముంది.

నిర్మాణ లోపం వల్ల చెవి పూర్తిగా ఏర్పడకపోవచ్చు. వీరికి హియరింగ్ ఎయిడ్ పెట్టడానికి సరైన బోన్ యాంకర్డ్ హియరింగ్ ఎయిడ్‌ను స్క్రూలతో అమరుస్తారు. కొంత కాలం తర్వాత కరెక్టివ్ సర్జరీ చేస్తారు. రెండు చెవుల్లో లోపం వుంటే ఆరు నుంచి పన్నెండు ఏళ్ల మధ్యలో, ఒక చెవిలో లోపం వుంటే 12 ఏళ్ల తర్వాత ఈ సర్జరీ చేస్తారు.

హియరింగ్ ఎయిడ్ ఉపయోగించే వారు ఆరు నెలల నుంచి ఏడాది మధ్యలో స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి. ఎయిడ్ పెట్టుకున్నప్పుడు వినికిడి శక్తి పెరిగిందా? లేదా? అనేది తెలుసుకోవడానికి పరీక్షలు అవసరం.

పెద్దవారిలోనూ....

యాభయ్యేళ్లు దాటిన వారు ఏడాదికి ఒక డిసెబల్ వినికిడి శక్తి కోల్పోయే అవకాశముంది. ఇది ఎక్కువుండొచ్చు, తక్కువుండొచ్చు. 70 ఏళ్లు వచ్చేసరికి కనీసం 25 నుంచి 30 డెసిబల్స్ వినికిడి కోల్పోవడం సాధారణం. 30 డెసిబల్స్ కంటే ఎక్కువ వినికిడి శక్తి కోల్పోతే హియరింగ్ ఎయిడ్ పెట్టుకోవడం అవసరం. స్క్రీనింగ్ చేయించుకుని అవసరమైతే వినికిడి యంత్రం పెట్టుకోవడం తప్పనిసరి. దీన్ని పెట్టుకోవడం ఎబ్బెట్టుగా భావించకూడదు. కళ్లజోడు పెట్టుకున్నట్టే దీన్ని పెట్టుకోవాలి. వినికిడి యంత్రాన్ని కొని ఇంట్లో పెట్టుకోకుండా ఉదయం నుంచి రాత్రి వరకు ఉపయోగించాలి.

వినికిడి సమస్య నివారణ కోసం

టపాకాయలు పేల్చేటప్పుడు శబ్దం 100 డిసిబల్స్ వుంటే చెవిలో దూదిపెట్టుకోవాలి. పెద్ద పెద్ద శబ్దాలకు దూరంగా వుండాలి. చెవిలో పిన్నీసులు, అగ్గిపుల్లలు, పెన్సిల్, పెన్ను పెట్టి తిప్పకూడదు. చెవి నొప్పిగా వుంటే నూనె పోయకూడదు. చెవిలో చీము కారితే నిర్లక్ష్యం చేయకుండా చికిత్స చేయించుకోవాలి.

కొంతమంది పిల్లలు పరధ్యానంగా వుంటారు. అంటే టీచరు చెప్పింది వినపడకపోవడంతో ఇలా వుంటారు. వినపడడమే కాదు చిన్న తేడా ఏది కనిపించినా తల్లిదండ్రులు గమనించాలి.

★



చేపలు కాని చేపలు

జలచరాలైన చేపలు భూచరాలకన్నా చాలా ఎక్కువగా వున్నాయి. కొన్ని జీవులకు వాటి రూపం- ఆవాసాన్ని బట్టీ వాటికి ఆ పేర్లు వచ్చాయి. కానీ ఆ పేర్లను బట్టి వాటిని మనం చేపలు అని భ్రమిస్తాం. కాని నిజానికి అవి చేపలు కావు. జెల్లీ చేప, సిల్వర్ చేప, నక్షత్ర చేప, కటిల్ చేప, క్యాట్ చేప, కాట్ చేప, డాగ్ చేప, బేట్ చేప మొదలైన ఈ జీవులన్నీ కేవలం పేరుకు మాత్రమే చేపలు. నిజానికి చేపలకు ఎంతో భిన్నమైన జీవులు. జెల్లీ చేప, శాస్త్రీయనామం సైసీలియా. ఇది చేపలకు ఎటువంటి సంబంధం లేని అకోసేరుకాలలో వున్న సెలెంటిరేటా వర్గానికి చెందినది. ఇవి రకరకాల రంగులలో ఉంటాయి. ఈ జెల్లీ చేపలు సబ్బు బుడగ వంటి గాలి తిత్తులు కలిగి ఉండి నీటి మీద తేలి ఉంటాయి. వీటి గమనం సముద్ర స్నానం చేసే వారికి పెద్ద తలనొప్పి కలిగిస్తుంది. దీనికి ఎముకలుండవు. కళ్ళు చెవులు మరే ఇతర అవయవాలుండవు. అందువల్ల ఇది ఒక జంతువు కాదు. 'పాలిప్' అనే చిన్న చిన్న జీవుల సముదాయం అని అనుకోవచ్చు. ఈ జీవుల నిర్మాణం ముళ్ళతో కూడి వుండి, పోర్చుగీసు యుద్ధనౌకను పోలి ఉండటంచే వీటికి పోర్చుగీసు యెన్ -ఆఫ్-వార్ అనే పేరు వచ్చింది.

వెల్లుల్లి పండుగ

వెల్లుల్లిలో అనేక పోషక విలువలే కాదు వైద్య విలువలు కూడా ఉన్నాయి. వెల్లుల్లిలో ప్రోటీన్లు, భాస్వరం, ఐరన్, కాల్షియం, బి1, బి2, విటమిన్లు పుష్కలంగా వున్నాయి. గుండె జబ్బులీ క్యాన్సర్‌నూ నివారించడంలో అది ప్రముఖ పాత్ర వహిస్తున్నదని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. ఫ్రెంచి గ్రామం ఆర్లిన్స్‌లో ఏకంగా వెల్లుల్లి పండుగ జరుపుకుంటారు. ఏటా 10 లక్షల రూపాయల విలువగల వెల్లుల్లి ఆ గ్రామంలో ఉత్పత్తి అవుతుంది. ఆ గ్రామాన్ని 'ప్రపంచ వెల్లుల్లి రాజధాని'గా అభివర్ణిస్తారు. వెల్లుల్లి పండగ ఏటా డిసెంబర్ నెల మధ్యలో అంటే మన లెక్కల ప్రకారం ధనుర్మాసం ప్రారంభంలో జరుపుతారు. ఆ సందర్భంగా ఆ గ్రామాన్ని సందర్శించిన ఇతర దేశస్థులకు వెల్లుల్లి సూప్ ఉచితంగా రుచి చూపిస్తారు.

తెలుసా!



పశు, పక్షుల దేవాలయం

గుజరాత్ ఉత్తర ప్రాంతంలో అరావళి పర్వతాల మధ్య చిన్న దేవాలయం ఉంది. ప్రస్తుతం అది శిథిలావస్థలో వుంది. ఆ దేవాలయాలలో దేవతల విగ్రహాలు వుండవు. అయితే పశువుల, విగ్రహాలే ఉంటాయి. అదే ఆ దేవాలయం ప్రత్యేకత. సాంబార్‌కాంతా జిల్లాలోని హథ్‌మతి నదీ తీరంలో వున్న ఏడు దేవాలయాలలో అది ఒకటి. అక్కడి ప్రజలు దాన్ని పశు, పక్షుల దేవాలయంగా పిలుస్తారు. అలాగే దాన్ని 'శిథిల మందిరం' అని కూడా వ్యవహరిస్తారు. ఇక్కడ వున్న శిలాశాసనాలను బట్టి ఆ దేవాలయం 1048-1104ల మధ్య నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ దేవాలయంలో అత్యద్భుతమైన 'వాస్తుకళ' కనిపిస్తుంది.

వింత వింత అతిథ్యాలు

అతిథులను కొందరు తిట్టుకుంటూ స్వాగతం చెబుతారు. మరికొందరు బంధువులు వస్తే చాలని ఆనందంగా స్వాగతం చెబుతారు. అ అతిథి సత్కారాలలో కూడా ఒక్కొక్క దేశంలో ఒక్కొక రకమైన ఆచారం వుంది. జవాలోని తేజబూ అనే ఊరు పరమ పవిత్రమైనదని అక్కడి వారు భావిస్తారు. అక్కడి జనాభా కేవలం నలభై మంది మాత్రమే. ఈ నలభై సంఖ్య దాటకుండా జాగ్రత్తగా వుంటారు. అక్కడి ప్రజలు పెలుపలి వారు ఎవరూ ఆ వూరికి రావడానికి వీల్లేదు. ఇప్పటి వరకూ ఏ అధికారి కూడా ఆ వూరికి వెళ్ళలేదు. 400 సంవత్సరాల నుంచి ఈ నియమాన్ని వారు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ఇక్కడ ఎంత పని వున్నా బంధువులు రారు. రాకూడదు. జన సంఖ్య పెరిగితే కొత్తగా పుట్టిన పసివాడి ప్రాణం తీసే అధికారం ఆ నలభై మందిలో ఒక ప్రముఖునికి ఉంటుంది. బ్రెజిల్‌లో నివసించే టుబినానా ఇండియన్స్ అనే జాతి వారు ఇంటికి వచ్చిన బంధువులకు ఏడుస్తూ స్వాగతమిస్తారు. బంధువులు గుమ్మంలో వుండగానే ఇంట్లోని స్త్రీలు అందరూ కూర్చుని గట్టిగా ఏడుస్తారు. మధ్యలో బంధువుల పేర్లు పెట్టి ఏడుస్తారు. ఈ కార్యక్రమంలో ఎంత మాత్రం మొహమాటం లేకుండా వచ్చిన వారు కూడా పాల్గొని ఏడవాలి. అది మర్యాద. మరి కొంతసేపటికి ఇంట్లో పురుషులు రోదిస్తారు. దగ్గర బంధువులైతే చాలాసేపు ఈ తంతు కొనసాగిస్తారు. దూరపు బంధువులైతే వెంటనే ఆపేస్తారు.

బీర్బల్ కథలు

స్నేహం-2

చిత్ర విచిత్రం

ఏమేం వున్నాయి?

హాయ్.. ఈ జంతువు కొంచెం విచిత్రంగా వుంది కదూ. అసలిది జంతువేనా? అనే డౌటుకూడా వస్తోంది కదూ. ఇది జంతువే కానీ ఒక్కటి కాదు మూడు ప్రాణుల భాగాలు కలిశాయి. అంతే! కాకపోతే అవేంటో చెప్పాల్సింది మాత్రం మీరే.

కార్టూన్



కీట్స్ చెప్పింది కరెక్టే! ప్రేమ గాల్లోనే ఉంది.

నేర్చుకుందాం



జవాబులు

<u>తప్పులేంటో...:</u> తలకిందులైన పక్షి, తిరగబడిన గొడుగు, బాబు పెట్టుకున్న కళ్లజోడు హ్యాండిల్, టెడ్డీబేర్ చేతులు, క్రిస్మస్ చెట్టుకు ఉన్న గంటలు.

<u>చిత్ర విచిత్రం :</u> ఉడుత శరీరం, రామ చిలుక ముక్కు గొర్రె కొమ్ములు.

<u>సుడోకు :</u>

7	9	1	2	3	8	5	4	6
3	4	6	5	9	1	8	2	7
8	2	5	4	7	6	9	1	3
5	6	2	1	4	7	3	8	9
1	3	4	9	8	5	6	7	2
9	7	8	6	2	3	4	5	1
6	8	3	7	5	2	1	9	4
4	5	7	3	1	9	2	6	8
2	1	9	8	6	4	7	3	5

రంగులేస్తే పోలా!

హేయ్.. కింద ఇచ్చిన బొమ్మకు మంచి రంగులు వేస్తారా? అయితే ఈ బొమ్మలో 1 నుండి 7 వరకు అంకెలున్నాయి. మీరు ఒకే నెంబరు ఉన్న ప్రతి చోటా ఒక రంగు మాత్రమే వేయాలి. అలా మీకు నచ్చిన ఏడు రంగులు వేసి చూడండే.



7			2	3	8		4	
			5					
	2	5				9		
	6			4				9
	3			8			7	
9				2			5	
		3				1	9	
					9			
	1		8	6	4			5

సుడోకు చేద్దామా...

హలో బుజ్జాయిలూ... కిందున్న పెద్ద బాక్సులో 9 చిన్న బాక్సులు ఉన్నాయి. మరలా ప్రతి బాక్సులో 9 గడులున్నాయి. వాటిలో ఒకటి నుండి తొమ్మిది వరకు అంకెలు వేయండి . అయితే ప్రతి వరుసలోనూ ఒక అంకెను ఒక సారి మాత్రమే వాడాలి. చేయడం మొత్తం పూర్తయిన తర్వాత మా జవాబుతో సరి చూసుకోండి.



కలిపేద్దాం

హలో ఫ్రెండ్స్...అంత మంచి బొమ్మని చూడండి ఎలా ముక్కలు ముక్కలు చేశారో. ఇప్పుడు ఈ ముక్కలన్నింటినీ సరిగా పెట్టాలి. అదీ త్వరత్వరగా.

తప్పులేంటో...

హాయ్ ఫ్రెండ్స్.... ఈ బొమ్మలో కొన్ని తప్పులున్నాయి. అవేంటో చిటికెలో చెప్పాలి. తెలీకపోతే జవాబు చూడండే.

అట్టమీది కథ

స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో నిల్వచేసిన అక్రమ సొమ్మును వెలికితీయడం, ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఖర్చు పెట్టడం ఇటీవల కాలంలో ప్రధానమైన చర్చగా ముందుకొచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో సైతం అది ఒక ప్రధానాంశంగా తయారయింది. తొలుత ఈ అంశాన్ని లేవనెత్తింది భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు). ఎన్నికలు ఇంకా ప్రకటించకముందే 2009 ఫిబ్రవరిలో ఆపార్టీ పొలిట్‌బ్యూరో ఆర్థిక సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలనుకుంటే, దానికి అవసరమైన నిధుల కోసం స్విస్ బ్యాంకుల్లో, ఇంకా ఇతర చోట్ల భారతదేశానికి చెందిన సంపన్నులు అక్రమంగా దాచిపెట్టిన అపారమైన డబ్బును వెలికి తీసి దేశానికి రప్పించాలని డిమాండు చేసింది. ఈ అంశాన్ని తన ఎన్నికల ప్రణాళికలో సైతం సిపిఐ(ఎం) పొందుపరిచింది. కొద్ది రోజుల క్రితం ఇదే అంశాన్ని భారతీయ జనతా పార్టీ కూడ చేపట్టింది.

స్విట్జర్లాండ్ నల్ల డబ్బుకు స్వర్గధామం

- గుడిపూడి విజయరావు

ప్రపంచంలోని అనేక దేశాల్లో, రాజకీయవేత్తలు, అక్రమ వ్యాపారులు అవినీతికి పాల్పడి సంపాదించిన సొమ్మును స్విస్ బ్యాంకుల్లోను, ఇంకా ప్రపంచంలోని ఇతర చోట్ల నిల్వచేస్తున్నారన్న విషయం బహిరంగ రహస్యమే. కాని ఇటీవలనే ఈ విషయం ఇంతగా ప్రాధాన్యత సంతరించుకోవడానికి కారణాలు లేకపోలేదు. ముందుగా చెప్పుకోవలసింది ఆర్థిక సంక్షోభం. నేడు అమెరికా, జపాన్, ఇంగ్లండు, ఫ్రాన్స్ తదితర సంపన్న దేశాలతో సహా ప్రపంచంలోని అన్ని దేశాలు, 1930 లనాటి మహాసంక్షోభం తర్వాత అతి పెద్ద ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. దీని నుండి బయట పడేందుకు కోట్లాది డాలర్లతో బెయిల్ అవుట్ పథకాలను అమలు చేస్తున్నాయి. అయినా చాలడం లేదు. ఎక్కడెక్కడ డబ్బు దొరుకుతుందా అని అన్వేషిస్తున్నాయి. సంపన్న దేశాలు ఇప్పటిదాకా స్విస్ బ్యాంకుల వంటి చోట్ల దాచిపెట్టిన సొమ్మును అంత తీవ్రంగా పరిగణనలోకి తీసుకోలేదు. ఆ దేశాల ఆర్థిక వ్యవస్థల పరిమాణంతో పోల్చితే ఆ మొత్తం స్వల్పమే. అందుచేతనే దాన్ని పట్టించుకోలేదు.

ఆర్థిక సంక్షోభంతో ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఓ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడి, ఇల్లు గడవడమే కష్టంగా మారినపుడు, ప్రతి పైసా ఖర్చుపెట్టినా పరిస్థితి చక్కబడకపోతే, ఎంత చిన్న మొత్తమయినా పెద్దదిగానే కనిపిస్తుంది. వంటింట్లో పోపుల డబ్బాలలో దాచిన చిల్లర డబ్బులు సైతం గుర్తుకు వస్తాయి. సంపన్న దేశాలు నేడు కచ్చితంగా అలాంటి స్థితిలో ఉన్నాయి. అందుచేతనే స్విస్ బ్యాంకుల్లో డబ్బు వాటికి గుర్తుకు వచ్చింది. దాన్ని ఎలాగైనా తమ దేశానికి తెప్పించుకోవాలని ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. స్విస్ బ్యాంకులు ఆ దేశంలోని చట్ట ప్రకారం తమ ఖాతాదారుల వివరాలను, వారు ఎంతెంత సొమ్ము తమ వద్ద నిల్వ చేశారన్న విషయాల్ని బయటపెట్టాల్సిన అవసరం లేదు. అలా బయట పెట్టాలన్న వత్తిడి కూడా వాటిపై అంతగా లేదు. కాని ఇటీవల కాలంలో సంపన్న దేశాలు అలాంటి వివరాల కోసం వత్తిడిని అధికం చేశాయి. ఫలితంగా ఆయా దేశాలు కోరితే, ఒక్కో కేసును నిర్దిష్టంగా పరిశీలించి వివరాలను వెల్లడిస్తానని అంగీకరించాల్సి వచ్చింది. అయినప్పటికీ మరింతగా సమాచారాన్ని అందించాలని సంపన్న దేశాలు పట్టుబడుతున్నాయి. అలా ఇవ్వకపోతే స్విట్జర్లాండ్‌పై ఆర్థిక ఆంక్షలను విధించడానికి సైతం వెనకాడబోమని హెచ్చరించాయి. కొద్ది రోజుల క్రితం జరిగిన జి20 సమావేశంలో ఇదొక ప్రధానాంశంగా మారింది.

భారత దేశం సంగతి ఏమిటి?

అక్రమ వ్యాపారులు, అవినీతికి పాల్పడే రాజకీయ నాయకులు, పన్నులు ఎగవేసే వారు ప్రభుత్వానికి లెక్కలు చూపని, లెక్కలు చూపడానికి వీలు కాని డబ్బును దేశంలో కాకుండా స్విస్‌బ్యాంకుల్లో దాచి వేస్తారని భారత దేశంలో సాధారణ పౌరులు సైతం తేలిగ్గా చెప్పేస్తారు. ఎక్కువ వాడుకలో స్విస్ బ్యాంకులు పేరు ఉన్నప్పటికీ, ఇలాంటి అక్రమ సొత్తును దాచేసే స్థావరాలు ప్రపంచ వ్యాపితంగా అనేకం ఉన్నాయి. ఇవి చాలా చాలా చిన్న దేశాలు. నిజానికి ఈ రకమైన అక్రమ సంపదను ఎలాంటి పన్నుల బెడద లేకుండా భద్రంగా దాచుకోగలిగిన అవకాశం కల్పించడమే ఈ దేశాలు ప్రధానంగా నిర్వహిస్తున్న కార్యక్రమం. అదే వాటి వ్యాపారం. ప్రపంచ వ్యాపితంగా దాదాపు 780 'పన్నుల స్వర్గధామాలు' (టాక్స్ హెవెన్స్) ఉన్నాయి. వీటిలో అనేకం బ్రిటన్, అమెరికాలలో చిన్న చిన్న ద్వీప దేశాలుగా ఉన్నాయి. మొత్తంగా 40 దేశాలు ఇలాంటి కార్యక్రమాలకు తమను తాము విపణి వీధిలో నిలబెట్టుకుంటున్నాయి. ఏదేమయినా భారత దేశ అక్రమ సంపద అత్యధికంగా స్విస్ బ్యాంకుల్లోనే ఉన్నట్లు చెబుతున్నారు.

అక్రమంగా బయటికి తరలి వెళ్లిన సొమ్ము ఎంత?

గ్లోబల్ ఫైనాన్సియల్ ఇంటెగ్రిటీ అనే సంస్థ 2006లో ఈ అక్రమ సంపద గురించి అంచనా వేసింది. ఆ సంవత్సరం మొత్తం వర్ధమాన దేశాల నుండి 858.6 బిలియన్ డాలర్లు (రు.43 లక్షల కోట్లు) నుండి 1.06 ట్రిలియన్ డాలర్లు

(రు.51 లక్షల కోట్లు) వరకు తరలి పోయిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ అక్రమ తరలింపు అంతకు ముందు ఐదేళ్ల కాలంలో ఏడాదికి 18.2 శాతం చొప్పున పెరుగుతూ వచ్చిందని కూడ చెప్పింది. అంతే కాదు, మొత్తం వర్ధమాన దేశాలనుండి ఇలా బయటకు వెళ్లిన సంపదలో ఆసియాకు చెందిన వర్ధమాన దేశాల వాటా 50 శాతం. ప్రపంచ వ్యాపితంగా మొత్తం 5 ట్రిలియన్ డాలర్లు (రు.250 లక్షల కోట్లు) ఈ విధంగా టాక్స్ హెవెన్స్‌కు తరలిపోయిందని కొందరు అంచనా వేస్తున్నారు.

గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటెగ్రిటీ అధ్యయనం ప్రకారమే 2002-06 ఐదేళ్ల కాలంలో భారత దేశం నుండి ఏడాదికి 27.3 బిలియన్ డాలర్లు (రు.1,36, 466 కోట్లు) చొప్పున సొమ్ము అక్రమంగా తరలి పోయింది. మొత్తం ఐదేళ్ల కాలంలో 136.5 బలియన్ డాలర్లు (రు.6,92,328 కోట్లు) సొమ్ము తరలి పోయింది. దీనిలో మూడో వంతు సొమ్ము అంటే 45 బిలియన్ డాలర్లు స్విస్ బ్యాంకుల్లోనే నిల్వచేయబడిందని అంచనా. ఇది కేవలం ఐదేళ్లకు సంబంధించిన లెక్కలు మాత్రమే. ఈ అక్రమ ప్రవాహం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. అదంతా ఎంత ఉంటుందో చెప్పడమూ కష్టమే. ఆయా బ్యాంకులు వెల్లడిస్తే తప్ప మనకు తెలిసే అవకాశం లేదు.

కొన్ని అంచనాల ప్రకారం స్విస్ బ్యాంకుల్లో భారత దేశం సొమ్ము ప్రపంచలోని మిగతా అన్ని దేశాలకు చెందిన వారు నిల్వ చేసిన దానికన్నా ఎక్కువ. దీని ప్రకారం ఐదు అతి పెద్ద నిల్వదారుల్లో 1456 బిలియన్ డాలర్లతో ఇండియా ప్రథమస్థానంలో ఉంది. 470 బిలియన్ డాలర్లతో రష్యా రెండవ స్థానంలో, 390 బిలియన్ డాలర్లతో బ్రిటన్ మూడవ స్థానంలో, 100 బిలియన్ డాలర్లతో ఉక్రెయిన్ నాల్గవ స్థానంలో, 96 బిలియన్ డాలర్లతో చైనా ఐదవ స్థానంలో ఉన్నాయి. అసలు సంపన్న దేశాలే టాక్స్ హెవెన్స్‌కు సంపద తరలి పోవడాన్ని ప్రోత్సహిస్తున్నాయని కూడ కొందరు చెబుతున్నారు. ఎందువల్లనంటే ఇలా తరలి పోయిన సొమ్ము సంపన్న దేశాలలో పెట్టుబడులు పెట్టడానికి తేలిగ్గా లభిస్తుంది.

ఈ సొమ్ము ఎలా సరిహద్దులు దాటుతుంది?

స్విస్ బ్యాంకులకు, ఇతర టాక్స్ హెవెన్స్‌కు సొమ్ము అనేక మార్గాలలో చేరుతుంది. ఉదాహరణకు భారత దేశం నుండి సరుకులను ఎగుమతి చేసిన సంస్థ వాటిద్వారా లభించిన మొత్తం సొమ్మును దేశానికి తీసుకురాదు. ఎగుమతులకు బిల్లులను తక్కువగా చూపించి ఆ తేడా మొత్తాన్ని విదేశాలలోనే అట్టిపెడుతుంది. అక్కడినుండి దాన్ని పన్నులు కట్టనవసరం లేని స్విస్ లాంటి దేశాలకు తరలిస్తుంది. అలాకాకుండా మొత్తంగా భారత దేశానికి తీసుకు వస్తే ఇక్కడ చట్ట ప్రకారం పన్ను చెల్లించాల్సి వస్తుంది. అలాగే దిగుమతుల విషయం కూడ. ఏదైనా సంస్థ విదేశాల నుండి దిగుమతులు చేసుకున్నపుడు దానికి చెల్లించినదానికన్నా ఎక్కువగా బిల్లులు చూపుతుంది. ఆ తేడా మొత్తాన్ని స్విస్ బ్యాంకులకు తరలిస్తుంది.

ఇకపోతే స్మగ్లింగులు, మాదకద్రవ్య వ్యాపారాలు, మహిళల ట్రాఫికింగ్ మొదలైనవన్నీ పూర్తిగా అక్రమ కార్యకలాపాలే. ఇలాంటి డబ్బు ఎలాంటి లెక్కల్లోను కనిపించదు. ఖాతా దార్ల వివరాలన్నీ అతి గోప్యంగా ఉండే టాక్స్ హెవెన్స్‌లోనే పూర్తిగా నిల్వ చేయబడుతుంది. హవాలా కార్యకలాపాల నిధుల నిల్వకూ ఇదే మార్గం. అలాగే టెర్రరిస్టులు కూడ తమ పెద్ద మొత్తాలలో సొమ్మును స్విస్



ఇలా దాచుకోవచ్చు

- కేవలం మిలియనీర్లు మాత్రమే స్విస్ బ్యాంకుల్లో ఖాతాలు తెరవాలన్న నియమం లేదు. 5 వేల స్విస్ ఫ్రాంక్‌లతో ఎవరైనా అకౌంట్ ప్రారంభించవచ్చు. కనీస బ్యాలెన్స్ కూడా లేకుండా అకౌంట్ కొనసాగించవచ్చు.
- దాచుకున్న నల్లడబ్బుకు నేరుగా వడ్డీ రాకపోయినా... ఆ సొమ్మును బ్యాంకర్ల ద్వారా బాండ్లు, స్టాక్ మార్కెట్, ముడిసరుకుల కొనుగోలు మొదలైన రూపాల్లో పెట్టుబడిగా పెడతారు కాబట్టి... స్విస్ బ్యాంకర్లు ప్రపంచలోనే అత్యుత్తమ ఫైనాన్స్ నిర్వాహకులు కాబట్టి దాదాపు 35 శాతం దాకా సొమ్ము జమకూడే అవకాశం ఉంది.
- టెలిఫోన్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, క్రెడిట్ కార్డుల ద్వారా కూడా లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. డబ్బు దాచే వ్యక్తి కనీసం ఒక్కసారైనా బ్యాంకర్‌ను కలిసి, తమ డబ్బు ఎక్కడ దాస్తున్నారో తెలుసుకోవాలి.
- కొన్ని ఖాతాల నిర్వహణకు వార్షిక ఫీజు కూడా ఉండదు. కొన్ని అదనపు సేవలకు మాత్రం నామమాత్రపు ఫీజులు వసూలుచేస్తారు.
- ఖాతాను ఎప్పుడు కావాలంటే అప్పుడు ముగించొచ్చు. దానికి ఎలాంటి నియంత్రణలు ఉండవు. అందుకు జరిమానా చెల్లించాల్సిన అవసరం కూడా ఉండదు. బ్యాంకులు డబ్బును స్తంభింపజేయవు.
- నేరగాళ్లు, నియంతలు, అక్రమ పద్ధతుల్లో డబ్బు సంపాదించిన వారు మాత్రమే కాకుండా.. తమ దేశంలో డబ్బుకు సుస్థిరత లేదని అనుమానించే నిజాయితీపరులు కూడా స్విస్ బ్యాంకుల్లో ఖాతాలు తెరుస్తూ ఉంటారు.
- గుర్తుతెలియని ఖాతాలు అనేవి ఉండవు. వ్యక్తి పేరుతో కాకుండా నెంబరుతో ఖాతా కొనసాగుతుంది. వ్యక్తుల పేర్లు బహిర్గతం కాకుండా నివారించడానికి ఇలా నెంబర్లు ఇస్తారు. బ్యాంకు మేనేజర్, మరికొందరు వ్యక్తులకు మాత్రమే ఖాతాదారుడు ఎవరనే విషయం తెలుస్తుంది.
- ఇన్ని అవకాశాలు ఉన్నాయి కాబట్టే... స్విస్ బ్యాంకుల్లో ఖాతాలు తెరవడానికి వివిధ దేశస్థులు ఎగబడుతుంటారు. ఇక్కడి బ్యాంకులు సుస్థిరతకు మారుపేరు. బ్యాంకు లావాదేవీల నిర్వహణలో ఎలాంటి తకరార్లు ఉండవు.



స్విస్‌లోని ప్రధాన బ్యాంకులు

దాదాపు 410 అధికార బ్యాంకులు, సెక్యూరిటీల డీలర్లు స్విట్జర్లాండ్‌లో పని చేస్తుంటాయి. స్విట్జర్లాండ్‌లోని మొత్తం డిపాజిట్లలో దాదాపు సగం మేరకు యూబీఎస్ ఏజీ, క్రెడిట్ సూసీ అనే రెండు పెద్ద బ్యాంకుల్లోనే ఉంటాయి. ఈ బ్యాంకులకు పెద్ద ఎత్తున బ్రాంచ్ నెట్‌వర్క్‌లు, లండన్, టోక్యో, హాంకాంగ్‌లతో పాటు మరికొన్ని దేశాల్లో అంతర్జాతీయ కేంద్రాలున్నాయి. వాటి ద్వారా ఇవి వివిధ దేశాల ఖాతాదారులతో లావాదేవీలు నిర్వహిస్తుంటాయి. వీటితో పాటు స్విస్ నేషనల్ బ్యాంకులో కూడా పెద్దఎత్తున డిపాజిట్లు ఉంటాయి. మరికొన్ని ప్రైవేటు బ్యాంకులు కూడా పనిచేస్తున్నాయి.

బ్యాంకులలాంటి రహస్య స్థావరాలలో నిల్వచేసుకొని ప్రపంచ వ్యాపితంగా తరలిస్తుంటాయి.

రాజకీయ నాయకులకు లభించే ముడుపుల నిల్వకు స్విస్ బ్యాంకులే అతి ప్రధాన స్థావరాలు. ఉదాహరణకు ఏదైనా ఒక దేశానికి చెందిన నేత ఆ దేశ ప్రభుత్వం తరపున విదేశీ కంపెనీలతో లావాదేవీలు నిర్వహిస్తున్నపుడు, ముడుపులకు ఆశపడి తక్కువకే ఒప్పందం కుదుర్చుకున్నాడనుకోండి. ఆ ముడుపులు సొమ్ము విదేశాలలోనే నిల్వ చేసుకుంటాడు. అవసరమైనపుడు హవాలా మార్గాల ద్వారా ఇక్కడికి తెచ్చుకుంటాడు. క్రీడాకారులు, కళాకారులు, వినోద పరిశ్రమకు చెందిన ఇతరులు కూడ విదేశాలలో తమకు లభించిన పారితోషికాలను, ఆదాయాలను పూర్తిగా స్వదేశాలకు తెచ్చుకోకుండా స్విస్ బ్యాంకుల్లాంటి వాటిలో నిల్వచేస్తుంటారు.

దేశంలోపలి, వెలుపలి నల్లడబ్బుకు తేడా

దేశంలోపల సైతం అపారమైన పరిమాణంలో నల్లడబ్బు సృష్టించబడుతుండటం బహిరంగ రహస్యమే. వ్యక్తులు, సంస్థలు తమ ఆదాయాలను పూర్తిగా వెల్లడించి దానికి తగినట్లు ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ఎగవేస్తుంటారు. ఆ మొత్తాన్ని లెక్కల్లో చూపరు కాబట్టి దాన్ని చట్టబద్ధంగా వినియోగించుకునే అవకాశం ఉండదు. అందుచేత ఆ డబ్బును రహస్యంగా చెలామణి చేస్తుంటారు. అయినా అది దేశంలోనే ఉంటుంది కాబట్టి ఏదో ఒక కార్య కలాపానికే ఉపయోగపడుతుంది. ఉదాహరణకు రియల్ ఎస్టేట్‌లో నల్లడబ్బు పెద్ద మొత్తంలో చెలామణి అవుతుంటే, దానిపై ప్రభుత్వానికి పన్నులు రాకపోవచ్చు కాని, దాన్ని వినియోగించుకొని భూముల కొనుగోళ్ళ, నిర్మాణాలు సాగుతూనే ఉంటాయి. స్పెక్యులేషన్ విపరీతంగా పెరగడానికి, రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభుత్వం అదుపు లేకుండా పోవడానికి ఈ నల్లడబ్బు కారణమవుతున్నప్పటికీ, ఈ రంగంలో నల్లడబ్బు వల్ల ఎంతో కొంత ఉపాధి కూడ కల్పించబడుతుంది. దేశంలో నల్లడబ్బు ఎలా వినియోగించబడుతుంది, ఎంత వినియోగించబడుతుంది అన్న విషయాలు ప్రభుత్వానికి తెలియకపోయినప్పటికీ, ఏదో విధంగా అది దేశంలోనే ఉపయోగపడుతుంది. ఈ నల్లడబ్బు వల్ల అక్రమ కార్యకలాపాలు, కొన్ని సక్రమ కార్యకలాపాలు కూడ నిర్వహించబడతాయి. కాని విదేశాలలో నిల్వచేయబడుతున్న నల్లడబ్బు సంగతి అదికాదు. దాని వల్ల పరోక్షంగా సైతం దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదు.

విదేశాల్లో డబ్బును తిరిగి రప్పిస్తే...

స్విస్ బ్యాంకులు లాంటి చోట్ల నుండి మొత్తం సొమ్మును కాదు అందులో కొంత భాగాన్ని తీసుకు వచ్చినా మన విదేశీ రుణం 220 బిలియన్ డాలర్లను పూర్తిగా తీర్చేయవచ్చు. పెద్ద మొత్తంలో విదేశీ మారక నిల్వలు వచ్చిచేరడంతో మన రూపాయి మారకం విలువ కూడ పెరుగుతుంది. డాలరు ఒక్కింటికి 10,15 రూపాయలు ఇస్తే సరిపోయే పరిస్థితి వస్తుంది. అప్పుడు మనం పెద్ద మొత్తంలో ముడి చమురు దిగుమతి చేసుకొని తయారు చేస్తున్న పెట్రోలియం ఉత్పత్తుల ధరలు కూడ బాగా తగ్గిపోతాయి. పెట్రోలు లీటరు ఒక్కింటికి ప్రస్తుతం చెల్లిస్తున్న రు.50కి బదులు, రు.15 చెల్లిస్తే సరిపోయే పరిస్థితి రావచ్చు. దేశంలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన నిధులన్నీ దీని ద్వారా లభిస్తాయి. ఆర్థిక సంక్షోభం నుండి బయట పడటానికి భారత ప్రభుత్వం కేవలం రు.50,000 కోట్లతో మాత్రమే పథకాలను ప్రకటించింది. కాని ఈ స్విస్ డబ్బును తెచ్చుకొని పెట్టుబడులు పెడితే ఉపాధి, ఉత్పత్తి భారీగా పెరుగుతాయి. సంక్షోభం నుండి తేలిగ్గా బయటపడవచ్చు. అంతే కాకుండా ఈ నిధులను నేరుగా పేద ప్రజల సంక్షేమం కోసమే వినియోగించవచ్చు. ఆ విధంగా చేస్తే అందరికీ గృహాలు, పేదరికం నిర్మూలన తేలిగ్గా సాధ్యమవుతాయి. ఒక్క భారత దేశంలోనే కాదు, ఇతర వర్ధమాన దేశాలు సైతం అక్రమంగా విదేశాల్లో నిల్వ ఉన్న తమ సంపదను తిరిగి తెచ్చుకోగలిగితే ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ నిర్దేశించిన 'మిలినియం లక్ష్యాలు' తేలిగ్గా సాధించవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.

మౌనం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఇంతటి ప్రాధాన్యత కల్గిన విదేశాల్లోని అక్రమ సంపదను తిరిగి తీసుకు వచ్చే విషయం గురించి సిపిఎం, వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాలు ఇంతగా గోలపెడుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మౌనం వహిస్తున్నది. ఇటీవల కాలంలో ఆయా ప్రభుత్వాలు ఎవరి ఖాతాలకు సంబంధించిన వివరాలు కోరితే వాటిని స్విస్ బ్యాంకులు అందించే విధంగా స్విట్జర్లాండ్ ప్రభుత్వం తన చట్టంలో మార్పులు చేసిన నేపథ్యంలో, మన దేశస్తులకు సంబంధించిన వివరాలను తెలుసుకొని ఆ డబ్బును తిరిగి తెచ్చుకుందామని ఈ పార్టీలు గట్టిగా కోరుతూ వస్తున్నాయి. అయినా ప్రభుత్వం కదలడం లేదు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఈ అంశాన్ని అసలు ప్రస్తావించనే లేదు. చివరికి ఎన్నికల ప్రచారంలో వారి నాయకులు చెప్పీచెప్పనట్లుగా ఈ విషయాన్ని తడుముతున్నారు.

★



జి.ఎల్. నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది,
హైదరాబాదు.
ఫోన్ : 9848994240

లాయర్ సహకరించడే...

మాదొక వింత సమస్య. కదిరిలో మా అమ్మకు రావలసిన భరణం కేసు విషయమై 1984లో కోర్టులో వేశాము. మా ఎగస్పార్టీ అతను 1990లో చనిపోయాడు. మా లాయరు ఇంతవరకు కేసు విషయం ఏమీ తేల్చకుండా వున్నారు. గట్టిగా అడిగితే రేపురా, మాపురా అంటున్నారు కానీ ఏమీ తేల్చడంలేదు. చాలా సతాయిస్తున్నాడు. అపోజిషన్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని మా కేసు పెండింగ్ పెట్టారు. మా లాయర్ గురించి ఎక్కడ, ఏకోర్టులో దావా వేయవచ్చు.

కె. ఆంజనేయులు, ధర్మవరం.

మీ దావా ఎక్కడ వున్నది, ఏ స్టేజిలో ఉన్నది మీ లాయరుకు మాత్రమే తెలుస్తుంది. మీ లాయరు గారు మీకు సహకరించడం లేదని అనిపిస్తే లాయర్‌ని మార్చుకోండి. అతను మీ కేసు కాగితాలు వాపసు ఇవ్వకుంటే జడ్జిగారి దగ్గరికెళ్లి దరఖాస్తు చేసుకోండి. జడ్జిగారే లాయర్‌ని పిలిచి మాట్లాడతారు. అంతేకానీ అక్కడి లాయర్ గురించి ఏ విషయం తెలియకుండా ఏమీ చెప్పలేం. 1984లో వేసిన కేసు ఇప్పటి వరకు బహుశా పెండింగ్ ఉండకపోవచ్చు.

ప్రామిసరీ నోటు ఇష్టం వచ్చినట్టు మారిస్తే...

నేను నా అవసరం నిమిత్తం తెలిసిన వ్యక్తి నుండి 20,000 రూపాయలు అప్పు తీసుకున్నాను. అతను, నేను ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగులమే. నేను అప్పు తీసుకున్నప్పుడు అతను నాతో ప్రామిసరీ నోటు రాయించుకున్నాడు. అయితే ఈ ప్రామిసరీ నోటులో తేదీ, వడ్డీ, సాక్షులు కాలమ్ వద్ద మాత్రం ఖాళీ ఉంచి మిగతా కాలమ్స్ రాయించుకున్నాడు. రూపాయల కాలమ్ వద్ద మాత్రం అంకెలతోనూ, అక్షరాలతోనూ నేనే స్వయంగా రాయడం జరిగింది. రూపాయల కాలమ్ వద్ద నేను రాసినప్పుడు అక్షరాల దగ్గర, అంకెల దగ్గర ఎడమవైపు ఖాళీ స్థలం ఉంది. నా ఆర్థిక ఇబ్బందుల వల్ల నేను అతనికి డబ్బు చెల్లించడంలో జాప్యం జరిగింది. అతను 20,000లకు ఎడమవైపు '1' అంకె, అక్షరాల వద్ద కూడా ఎడమవైపు 'లక్షా' అని రాశాడు. వడ్డీ కాలమ్ వద్ద 2 రూపాయలు అని, తేదీ వద్ద 36 నెలలు వచ్చేలా రాసి అసలు 1,20,000 రూపాయలు, వడ్డీ 86,400 రూపాయలు కలుపుకుని మొత్తం 2,06,400 లకు నోటీసు పంపి కేసు వేశాడు. అయితే నేను తీసుకున్నది కేవలం 20,000 రూపాయలు మాత్రమే. అదికూడా సంవత్సరం క్రితం మాత్రమే. అతను ఇలా హస్త లాఘవం ప్రదర్శించి దారుణంగా, ఘోరంగా 2 లక్షలకు పైగా కేసు వేయడం చాలా అన్యాయం. నేను ఎంతగానో మానసిక వ్యధ చెందుతున్నాను.

1. అతను హస్త లాఘవం ప్రదర్శించడాన్ని నేను కోర్టులో ఎలా నిరూపించాలి? 2. ఇలా ప్రామిసరీ నోటును వారిఇష్టం వచ్చినట్టు మార్చి రాసుకుంటే వారు వేసిన కేసు చెల్లకుండాపోయే అవకాశం ఉందా? 3. అతను 20,000కు 1,20,000అని రాసినందుకు నేను అతనిపై సివిల్, క్రిమినల్ కేసులు పెట్టడానికి అవకాశం వుందా? 4. ప్రామిసరీ నోటును ఖాళీగా వుంచి, సంతకాలు చేయించుకుని తర్వాత తమ ఇష్టం వచ్చినట్టుగా రాసుకుని కేసులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమైనా చట్టాలు వున్నాయా?

కె. శ్యాంప్రసాద్ రెడ్డి, నల్గొండ.

ప్రభుత్వ ఉద్యోగి, అక్షరాస్యులయి వుండి ప్రామిసరీ నోటు పూర్తిగా రాయకుండా ఇలా మార్పులు చేసే అవకాశం ఉంచడం మీరు చేసిన మొదటి తప్పు. మీకు అవసరానికి డబ్బులు కావాలని అతను చెప్పినట్లు రాయించారు. వాటికి ముందు కనీసం గీతలు పెట్టి వుండాల్సింది.

మీరు స్వయంగా ఇరవై వేల రూపాయలు అని రాసి వుంటే ముందు చేర్చిన 'లక్షా' అని రాసినా, అంకె వేసినా అదే పెన్నా, పెన్ను మార్చు గావించబడిందా, ఆ పత్రాన్ని 'ఎక్స్‌పర్ట్ ఎవిడెన్స్' కోసం నిపుణులకు పంపించి మార్పులు జరిగినట్లయితే ఆ నోటు చెల్లదు. మీరు సకాలంలో డబ్బులు ఇవ్వలేదనే కోపంతో ఈ పని చేసినట్లు కనబడుతుంది.

1. మీరు పిటీషన్ వేసి నిపుణులకు పంపించి ప్రామిసరీ నోటు చెల్లదని నిరూపించొచ్చు. 2. దిద్దినట్లు ఉంటే కేసు చెల్లదు. 3. అట్టి కేసులు నిలబడవు. 4. ఖాళీ ప్రొనోట్లు అడిగినప్పుడే మీరు అతని వద్ద డబ్బులు నిరాకరించాల్సింది. మీ అవసరానికి ఎంతకైనా తలొగ్గితే పరిస్థితులు ఇలాగే వుంటాయి. వారిపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశం లేదు.

నాన్న వీలునామా చెల్లదా!

అయ్యా మా తండ్రిగారికి మేం ఐదుగురం సంతానం. ఇద్దరు అన్నదమ్ములు, ముగ్గురం అక్కచెల్లెళ్లం. మా అమ్మానాన్నగారు వుండగానే ఆయన కష్టార్జితంతోనే అన్నయ్యకు, అక్కలిద్దరికీ పెళ్లిళ్లు చేశారు. అప్పటికి నేను, తమ్ముడు చిన్న పిల్లలం. వారి చదువులకు, పెళ్లిళ్లకు ఆస్థి మొత్తం అయిపోయి, చివరికి ఒక ఇల్లు, కొంత స్థలం మిగిలాయి. వాటిని నాపేర, తమ్ముడి పేర ఒక తెల్లకాగితంపై వీలునామాగా రాసి చనిపోయే ముందు నాన్నగారి అక్కయ్యకు అంటే మా మేనత్తకు ఇచ్చారు. ఈ ఆస్థిపై అన్నయ్యకు గానీ, అక్కలకు గానీ ఎటువంటి హక్కు లేదని రాశారు. అయితే తన తదనంతరం అని రాయలేదు. మా తమ్ముడు కూడా చనిపోయాడు. మా అక్కయ్యలు, బంధువులు కలిసి 1984లో నాపెళ్లి చేశారు. ఆ వీలునామా ప్రకారం ఆస్థి నాకు ఇవ్వమని అడిగితే, పెళ్లి చేసినవారు ఆడపిల్లకు ఆస్థిలో హక్కులేదని అంటున్నారు. కోర్టులో దావా వేస్తే తమ్ముడు చనిపోయాడు కావున నలుగురికి నాలుగు సమ భాగాలు చేసి ఇచ్చింది. నాకు న్యాయం జరగలేదని మళ్లీ వేరే కోర్టులో దావా వేస్తే అక్కడ కూడా అదే తీర్పు వచ్చింది. ఇప్పుడు హైకోర్టులో ఆస్థి నా కష్టార్జితం అని పెట్టుకున్నాడు. అది ఇంకా నెంబర్ మీదకు రాలేదు. అది నెంబర్ మీదకు రావడానికి ఎంత కాలం పడుతుంది. అక్కడ కూడా కింది కోర్టు ఇచ్చిన తీర్పే ఇస్తుందా? నేను చాలా బీదరాలిని, నా భర్త కూడా మంచి వాడు కాదు. నాకొక పాప. పండ్ల షాపు పెట్టుకుని పాపను చదివించుకుంటున్నాను. దయచేసి సలహా ఇవ్వగలరు.

ఒక సోదరి.

మీ పెళ్లి 1984లో జరిగింది కావున అప్పటికే ఆస్థిలో హక్క చట్టం అమలులోకి వచ్చినందున మీకు వాటా ఉంటుంది. మీ నాన్నగారు వీలునామా రాశారు కానీ స్పష్టంగా లేకపోవడంతో ఆ వీలునామాని కోర్టు పరిగణలోకి తీసుకోనట్లు కనపడుతుంది. వీలునామా పరిగణలోకి తీసుకుంటే ఆ వీలునామా ప్రకారం నడుచుకోవలసి ఉండేది. మీరు సమాన భాగస్వామిగా కోర్టు గుర్తించింది కావున మీకు ఒక భాగం వాటా కల్పించింది. కింది కోర్టులు రెండుసార్లు తీర్పు ఇచ్చాయి కావున హైకోర్టు కూడా ఆ తీర్పుకు అనుకూలంగానే తీర్పు ఇచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కింద రెండు కోర్టుల్లో దావాల తర్వాత హైకోర్టులో మూడవసారి 'సెకండ్ అప్పీలు' దావా వేసి వుంటారు. అట్టి కేసులు దాఖలు పరిచి అడ్మిషన్ కోసం వచ్చినప్పుడే చాలా వరకు డిస్మిస్ చేయబడతాయి. అలా కానట్టయితే కనీసం నాలుగు సంవత్సరాలు హైకోర్టునందు వాజ్యం నడుస్తుంది. హైకోర్టునందు స్టే లాంటివి లేకపోతే మీరు మీ భాగం పంచి ఇవ్వమని ఎగ్జిక్యూషన్ పిటీషన్ వేసుకుని మీ భాగాన్ని కోర్టుద్వారా పొందవచ్చు. ★

చూద్దామా

మందిరాల వనం వారణాసి

అనేక ప్రయాణ సౌకర్యాలున్న ఈ రోజుల్లోనే కాశీకి వెళ్లి రావడం కష్టమనుకుంటున్నాం. ఇక పూర్వం కాలినడకన అడవులు, నదులు, పర్వతాలు దాటి ప్రాణాలకు భయపడక కాశీ చూడటానికి వచ్చేవారంటేనే దీని ప్రాముఖ్యత ఏంటో అర్థమౌతోంది. అక్కడ వున్న ఆలయాలు, స్నానఘట్టాలు వాటి ప్రాధాన్యతను ఈ వారం చెప్పుకుందాం.


విశ్వనాథ ఆలయం


తులసీ మందిర్

గంగకు వరుణ, అసి అనే రెండు ఉపనదులు ఉన్నాయి. అవి ఇక్కడ గంగానదితో కలుస్తుండటంతో దీనికి వారణాసి అనే పేరు వచ్చింది. కాశీపట్నం క్రీస్తుపూర్వం 1200ఏళ్ల నాటిదని చెపుతారు. హిందూ దేశాన్ని దర్శించిన చైనా యాత్రికులు పాహియాన్, హుయాన్‌త్సాంగ్‌లు వారణాసిని విపులంగా వర్ణించారు. కాశీ నగరం సంగీత నాట్య కళలకు కేంద్రం. దేశం నలుమూలల నుండి సంగీత విద్వాంసులు కాశీనగరానికి విచ్చేసి తమ కళకు ఉత్తేజాన్ని, సుప్రమాణాన్ని కల్గించవలసిందిగా ఆ నాట్య సంగీత కళా బంధువైన విశ్వేశ్వరుణ్ణి ఆశీస్సులు కోరేవారట. బనారస్ కళాకారుల బాజ్, తబలా, షెహనాయ్, సారంగి వాయిద్యాలు ప్రపంచ ఖ్యాతి గాంచాయి.

వారణాసి పట్టణ సౌందర్యం చూడాలంటే ఉదయానికల్లా అక్కడ వుండాలి. ఇక్కడ మాలవీయ బ్రిడ్జి మీద కొంత దూరం వెళ్లి వెనకకు తిరిగి చూస్తే ఆ దృశ్యం ఎంత మనోహరంగా ఉంటుందో! అర్థ చంద్రాకారపు వంపు తిరిగిన గంగ, నది వంపులతోపాటు వంపులు తిరుగుతూ వెలిసిన ఆలయాల శిఖరాలు, వాటికి అద్దిన శిల్ప సౌందర్యంమీద సూర్యుని లేత కిరణాలు ప్రసరిస్తుంటే చూడ్డానికి చాలా బావుంటుంది. ఇది ప్రపంచంలోకెల్లా రమణీయమైన నదిగా భావిస్తారు. బ్రిటీష్ చరిత్రకారుడు హావెల్ దీన్ని


స్నాన ఘట్టాలు

గురించి వర్ణిస్తూ 'అంతటి సుందర దృశ్యం దేశంలో మరెక్కడా కానరాదు' అంటాడు. ఇక్కడ పూర్వపు కట్టడాలన్నీ కూలిపోయాయి. ఇప్పుడు మనకి కనిపించేవన్నీ 18వ శతాబ్దం నుండీ ఆవిర్భవించినవే.

గదౌలియా

కాశీ క్షేత్రపు ఆధ్యాత్మిక పార్శ్వమంతా ఇక్కడే వుంది. ఈ ప్రాంతాన్ని గదౌలియా అంటారు. ఇక్కడ నిత్యం జరిగే కార్యక్రమాలు చూడ్డానికి బావుంటాయి. కొందరు తెల్లవారుజామునే గంగాస్నానం, సూర్య నమస్కారం చేస్తారు. అప్పుడే ఉదయిస్తున్న సూర్య భగవానుని లేలేత కిరణాలు శరీరాన్ని తాకినప్పుడు ఏదో నూతన చైతన్యం ఉత్తేజపరుస్తుంది. స్నానమాచరించి వచ్చేవారికి అడుగకనే కుంకుమ దిద్ది దక్షిణలు స్వీకరించే తాటాకుల చత్రాలను ధరించిన విప్రవరులు, నదీ తీరాన పడవల వారి కేకలు, కాషాయ వస్త్రాలు ధరించిన యోగినులు, ఒంటినిండా విభూదితో సాధువులు దర్శనమిస్తారు. ఇంకా వివిధ వేషభాషలతో యాత్రికులతో, ఆవులూ మేకలతో స్నాన ఘట్టాలన్నీ సందడిగా, కోలాహలంగా ప్రత్యేకంగా కనిపిస్తాయి.

స్నానఘట్టాలు

కాశీ నగరంలో 64 స్నాన ఘట్టాలున్నాయి. వీటిలో అస్సి, దశాశ్వమేధ, మణికర్ణిక, పంచగంగ, వరుణా సంగమం అనే స్నాన ఘట్టాలు పంచతీర్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అన్నింటికంటే పురాతనమైనది హరిశ్చంద్ర ఘాట్. హరిశ్చంద్రుడిక్కడే శవ దహనాలు చేసి విశ్వామిత్రునికిచ్చిన మాట నిలబెట్టుకున్నాడట. ఇక్కడకు రోజంతా శవాలు వస్తూనే ఉంటాయి. కొత్తగా చూసేవారికి ఇక్కడ శవాన్ని తీసుకొచ్చే దృశ్యం విచిత్రంగా అనిపిస్తుంది. ఆటో పైభాగంలో శవాన్ని కట్టి, లోపల బంధువులు కూర్చుని వస్తారు. ఇక్కడ హరిశ్చంద్రుడు, చంద్రమతి విగ్రహాలు ఉన్నాయి. మెట్లెక్కి పైకెళ్తే దక్షిణ భారతదేశంలోని దేవాలయాల నిర్మాణం ఎలా వుంటుందో అలాంటి దేవాలయం ఒకటుంది. ఎదురుగా శివలింగం, ఒక పక్క విఘ్నేశ్వరుడు, మరోపక్క పార్వతి, వీరి వెనుక భాగాన శయనిస్తున్న శివుని పూజిస్తున్నట్లున్న ఋషుల శిల్పం ఉంది. ఇక్కడే సభలు నిర్వహించడానికి పెద్ద హాలు, దీనికి నాలుగడుగుల దూరంలో శంకరమఠం ఉన్నాయి. ఈ ప్రాంతంలో దక్షిణాది వారు అందునా తెలుగువారు కూడా చాలామందే ఉన్నారు. స్నానఘట్టాలన్నీ నదిమీద ప్రయాణిస్తూ దర్శించవచ్చు. ఇక్కడ గంగానదీ తీరాన బారులు తీరి వున్న స్నానఘట్టాలలో ఒక చివర అస్సీ ఘాట్, మరో చివర పంచగంగా ఘాట్ ఉన్నాయి. దాదాపు మధ్యలో దశాశ్వమేధ ఘాట్ ఉంది. దీనికి ఈ పేరు రావడానికి ఓ కథ ఉంది. ఒకప్పుడు కాశీ రాజ్యాన్ని పాలించిన రాజు తపస్సు చేసి మహాశక్తి సంపన్నుడై, అహంకారంతో కాశీలో ఉన్న దేవతలందరినీ బయటకు వెళ్లగొట్టాడట. కాశీని వదలలేని శివుడు, బ్రహ్మదేవుని సహాయం కోరాడట. కాశీరాజు ఎదుట ఒక ముసలి బ్రాహ్మణుని వేషంలో బ్రహ్మరాగా రాజుగారు ఏమి కావాలని అడిగాడట. అప్పుడు తాను దశాశ్వమేధయాగాలు చేయాలనీ, వాటికి కావాల్సిన ఏర్పాట్లు చేయమని కోరాడట బ్రహ్మ. ఆ ఏర్పాట్లలో ఏదో ఒక లోపం జరిగితే ఆ నెపంతో రాజుగారిని శిక్షించాలని బ్రహ్మదేవుని ఆలోచన. కానీ కాశీరాజు ఏ పొరపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాడట. అలా బ్రహ్మ దశాశ్వమేధ యాగాలు పూర్తి చేసిన ప్రదేశం కావున దీనికి దశాశ్వమేధ ఘాట్ అనే పేరు వచ్చింది. ఇక బ్రహ్మ చేయలేని పని విఘ్నేశ్వరుడు పూర్తి చేశాక తిరిగి శివుడు కాశీలో ప్రవేశించి కాశీవిశ్వనాథునిగా ప్రసిద్ధి చెందాడు. అలా వచ్చిన విఘ్నేశ్వరుడు వినాయకుడిగా నిలిచాడు. ఈ వినాయక విగ్రహం చాలా పురాతనమైనది. ముందుగా భక్తులు ఇక్కడ పూజలు నిర్వహించిన తర్వాతే విశ్వనాథుని దర్శించుకుంటారు. ఇదే కాక మరో కథ కూడా ప్రచారంలో ఉంది. అదేమంటే కాశీరాజ్యాన్ని నిర్మించిన రాజు ఇక్కడ పది అశ్వమేథ యాగాలు నిర్వహించడం వల్ల ఈ పేరు వచ్చిందని అంటారు. ఇలా ఈ స్నానఘట్టం ప్రాముఖ్యతను సంతరించుకుని



సంకట్ నివారణ్

పంచతీర్థాలలో ఒకటిగా నిలిచింది. ఇక్కడి స్నానఘట్టాలన్నింటిలోకి విశాలంగా, చూసినంత లోతు నదీగర్భంలోపలికి ఉన్న మెట్లతో, భక్త జన సందోహంతో కళకళలాడుతూ ఉంటుంది.

విశ్వనాథ మందిరం

వారణాసిలో చిన్నవీ పెద్దవీ అనేక దేవాలయాలు కొన్ని వందలు కనిపిస్తాయి. పూర్వం కాశీయాత్ర చేసినవారు, స్తోమత ఉంటే ఇక్కడ ఒక లింగప్రతిష్ఠ చేసేవారట. అలాంటివి ఇక్కడ కొన్ని వేల లింగాలు కనిపిస్తాయి. ఇక రాజులు, సంపన్నులైతే ఆలయమే నిర్మించేవారట. విశ్వనాథ మందిరం వెనుక 48 స్తంభాల మీద నిర్మించిన మంటపం, పెద్ద నందీశ్వరుని విగ్రహం కూడా ఉంది. 18వ శతాబ్దపు విధ్వంసంలో అప్పటి పూజారులు విశ్వనాథుని లింగాన్ని ఇక్కడ నూతిలో పడేసి రక్షించుకున్నారట. దీనిని జ్ఞానవాపి అంటారు. పరిస్థితులు చక్కబడ్డాక దాని పక్కనే ఉన్న చిన్న మందిరంలోనికి మార్చుకున్నారట. విశేషం ఏంటంటే ఇప్పుడున్న నందీశ్వరుడు పాత విశ్వనాథుని మందిరానికి అభిముఖంగా ఉండేవాడట. ఇండోర్ మహారాణి అహల్యాబాయి 1785లో విశ్వనాథుని మందిరం నిర్మించిందట. అదే ఇప్పుడున్న విశ్వనాథుని మందిరం. పంజాబ్ పాలకుడు రంజిత్ సింగ్ ఈ ఆలయ గోపురానికి 22 మణుగుల బంగారంతో పోత పోయించాడట.





రామకృష్ణ ఆశ్రమం

అందుకే దీన్ని బంగారు శిఖరం అంటారు. అప్పట్లో మహదేవుని విగ్రహం 100 అడుగుల ఎత్తులో ఉగ్రరూపంలో జీవకళతో మహోదాత్తంగా ఉండేదట. ఇప్పుడున్న మందిరం చాలా చిన్నది. ప్రధాన ద్వారం దాటగానే కుడివైపున్న గర్భగుడికి నాలుగు వైపులా ద్వారాలున్నాయి. మధ్యలో రెండడుగుల లోతులో పానవట్టం వెండితో తాపడం చేసి ఉంది. అందులోనే అనాదిగా అర్చింపబడుతున్న శివలింగముంది. అందరూ ఆ లింగాన్ని తాకవచ్చు. పక్కనే విఘ్నేశ్వరుని, శని విగ్రహాలున్నాయి.

కాశీ అన్నపూర్ణ మందిరం

విశ్వనాథుని మందిరంలోనే అన్నపూర్ణాదేవి విగ్రహంకూడా ఉంది. ఇదికాక కొంచెం దూరంలో 18వ శతాబ్దంలో నిర్మించిన పెద్దదైన కాశీ అన్నపూర్ణాదేవి ఆలయం కూడా ఉంది. నల్లరాతితో మలచిన విగ్రహం అలంకరణతో కళకళలాడుతూ ఉంటుంది. ఆలయం చుట్టూ ప్రాకారం, విశాలమైన మండపం, ఒకపక్క వరుసగా నిర్మించిన దేవతా విగ్రహాలున్న గదులున్నాయి. గర్భగుడి ముందు చాలా పెద్ద గంట ఉంది. ఇక్కడున్న మరో విగ్రహం శివునికి భిక్ష ఇస్తున్నట్లుగా ఉన్న బంగారు విగ్రహం. ఈ విగ్రహాన్ని దీపావళి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులు మాత్రమే భక్తులు దర్శించుకోవడానికి వీలుకలుగుతుంది.

సంకట్ నివారణ్

ఇది గదౌలియాకు దూరంగా ఉన్న విశాలమైన ఆవరణలోని పురాతన మందిరం. లోపల హనుమంతుని విగ్రహం సింధూరంతో ఉంటుంది. ఇక్కడ అతి నిష్టతో పూజలు జరుగుతాయి. గర్భగుడి ముందు రాతి స్థంబాల మీద అమర్చిన పెద్ద మంటపం ఉంది. ఈ ప్రదేశంలో కూర్చుని హనుమంతుని సేవిస్తే కష్టాలు తొలగిపోతాయిని ప్రతీతి. అందుకే దీనికి సంకట నివారణ్ అనే పేరు కూడా ఉంది.

తులసీ మందిర్

ఇది దుర్గాదేవీ, సంకట నివారణ్ మందిరాలకు మధ్యలో ఉంటుంది. పాలరాతితో విశాలంగా ఉన్న హాల్లో సీతారామ లక్ష్మణ హనుమంతుల విగ్రహాలున్నాయి. వీటికి ఎడమ పక్కగా నిలువెత్తు తులసీదాసు బొమ్మ రామాయణగానం చేస్తున్నట్టుగా కదులుతూ ఉంటుంది. వెనక స్పీకర్‌లోనుండి రామాయణ గానం వినిపిస్తూ ఉంటుంది. ఈ హాలు పైఅంతస్తులో గోడలకున్న పాలరాతి పలకలపై తులసీదాస్ రామాయణం చెక్కారు. మరో హాల్లో రామాయణ గాథలోని అనేక ఘట్టాలు బొమ్మల రూపంలో చెక్కబడి ఉన్నాయి.

భద్రకాళి

వారణాసిలో అస్సీఘాట్ చూడవలసిన పవిత్ర స్థలం. ఇక్కడే తులసీదాస్ తన రామచరితమానస్‌ను రచించాడు. 18వ శతాబ్దపు దుర్గామాత మందిరంలో అర్చనామూర్తి అమ్మవారి విగ్రహం ప్రసన్న వదనంతో ఉంటుంది. ఈ ఆలయం వెలుపల వందలకొద్దీ కోతులున్నాయి. అందుకే దీనిని కోతుల గుడి అనికూడా అంటారు. ఈ మందిరం పక్కగా భద్రకాళి విగ్రహం ఉగ్రరూపంతో ఉంటుంది. దీని పక్కగా చిన్న చిన్న శివలింగాలతో ఒక మంటపం ఉంది. దీనికొక కథ కూడా ఉంది. పూర్వం కాశీనగరమంతా అస్సీ తీరాన ఉండేదట (ఇప్పటికి కూడా పాత నగరమంతా గంగా తీరానే ఉంది). నదీ తీరమంతా దట్టమైన అరణ్యంగా ఉండి దొంగలకు నివాసమై ఉండేదట. అప్పుడు కూడా భద్రకాళి మందిరం అక్కడే వుండేదట. కాళీమాతకు మొక్కుకుని తమ పనికి బయల్దేరిన దొంగలు, తాము అనుకున్నది నెరవేరితే నగరం నుండి ఎవరినైనా ఎత్తుకొచ్చి దేవికి బలిఇచ్చేవారట. ఒకసారి వారికి బలి ఇవ్వడానికి ఎవరూ దొరకలేదట. నిరాశతో వచ్చిన దొంగలు అదే విషయం అక్కడి పూజారితో చెప్పి, అమ్మకిచ్చిన మాట తప్పలేము కనుక నిన్నే బలి ఇస్తాము అని చెప్పారట. దానికి పూజారి నివ్వెరపోయి అమ్మను ప్రార్థించగా అప్పుడు భద్రకాళి ఒక సందేశమిచ్చిందట. గత జన్మలో నువ్వు వారిని చంపావు, దాని ఫలితమే ఇది. దీన్నెవరూ తప్పించలేరు. అయితే నీవు నన్ను పూజించావు కనుక నీవు చనిపోయిన తరువాత కైవల్యప్రాప్తిని అనుగ్రహిస్తున్నాను. అంతేకాదు ఇకనుండి నా దర్శనం కోసం వచ్చేవారు నిన్ను కూడా దర్శించాలి. లేదంటే వారికి నన్ను దర్శించిన ఫలం దక్కదు అని చెప్పిందట. ఈ మందిరానికి వెనుక భాగాన భాస్కరానందుని సమాధి ఉంది. 19వ శతాబ్దంలో ఈ మహామహుణ్ని సంచరించే శివునిగా పూజించేవారట.

కేదారీశ్వర్

కేదారీశ్వర్ మందిరం లాలీఘాట్ పక్కనే ఉన్న కొండమీద ఉంది. ఆలయం లోపల పానవట్టంలోని లింగాకృతి రెండు భాగాలుగా ఉంటుంది. ఒక భాగం కేదారేశ్వరుడు, మరోభాగం గౌరీదేవి. గర్భగుడి వెనుక లక్ష్మీనారాయణ విగ్రహాలున్నాయి. ఒక పక్క నల్లరాతితో మలచిన వింధ్యవాసిని విగ్రహముంది. ఇక్కడి పాలరాతి పలకల మీద తెలుగు, తమిళం, కన్నడ భాషలలో పేర్లు చెక్కివున్నాయి.

కాలభైరవ

ఈ ఆలయం ఎక్కడున్నదో తెలుసుకోవడం చాలా కష్టం. అందుకేనేమో దాడులలో కాశీలోని ఆలయాలన్నీ విధ్వంసానికి గురైనా కాలభైరవ ఆలయం మాత్రం ఆ దాడుల నుండి తప్పించుకుంది. ఇది చాలా ప్రాచీనమైన కట్టడం. నాలుగు వైపులా ఖాళీ స్థలం, మధ్యలో చిన్నగుడి, లోపల నల్లరాతితో చేసిన నిలువెత్తు కాలభైరవ విగ్రహం భీతి గొల్పుతూ ఉంటుంది. ఇక్కడ గుడి చుట్టూ దీపాలు వెలిగిస్తారు.

రామకృష్ణ ఆశ్రమం

ఈ ఆశ్రమాన్ని వివేకానందుడు స్థాపించాడు. దీన్ని సేవాశ్రమం అనికూడా అంటారు. ఆశ్రమ స్వీకారం చేసినవారికి వసతి ఏర్పాట్లున్నాయి. రామకృష్ణునికి మందిరం ఉంది. ఇక్కడ కాళీమాతకు నిత్యం పూజలు, భజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. ఈ ఆశ్రమానికి గ్రంథాలయం, ఆసుపత్రి కూడా వున్నాయి.

★



కాశీ విశ్వనాథుడు

కాల భైరవుడు



జింజర్ షర్బత్



కావలసిన వస్తువులు

అల్లం - అర కిలో

నిమ్మకాయలు - 20

పంచదార - కిలో

ఉప్పు - 1టేబుల్ స్పూను

తయారుచేయు విధానం

అల్లం శుభ్రం చేసి రోట్లోవేసి మెత్తగా దంచి నీళ్లు పోసి నూరాలి. మెత్తగా నలిగిన తర్వాత పిప్పి రాకుండా వడగట్టాలి. ఒక పెద్ద గిన్నెలో పంచదార, ముందుగా తీసి పెట్టుకున్న అల్లం రసం పోసి ఉడకపెట్టాలి. పాకం వచ్చాక దింపి ఆరనివ్వాలి. తర్వాత ఇందులో ఉప్పు, నిమ్మరసం కలిపి ఒక సీసాలో పోసుకోవాలి. కావలసినప్పుడు చల్లటి నీటిలో కొద్దిగాకలిపి తాగొచ్చు.

పైనాపిల్ జ్యూస్

కావలసిన వస్తువులు

పైనాపిల్ రసం -ఒక గ్లాసు

పంచదార -ఒక గ్లాసు

తినే షోడా - కొద్దిగా

తయరు చేయువిధానం

పైనాపిల్ కాయ తీసుకుని పైపెచ్చుతీసి కొద్దిగా ఉప్పు వేసి రుద్ది కడగాలి. తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వీటిని మిక్సీలో వేసి, కొద్దిగా నీళ్ల కూడా కలపి గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత పైనాపిల్ పిప్పి రాకుండా గుడ్డలో వడకట్టుకోవాలి. అవసరమైతే ఆ పిప్పిని మరలా గ్రైండ్ చేసుకొని రసం తీసుకోవచ్చు. పైనాపిల్ రసం ఎంతైతే ఉందో అంతే కొలతతో పంచదార తీసుకుని దానిలో కొద్దిగా నీరు పోసుకుని స్టౌమీద పెట్టి పాకం పట్టుకోవాలి. పాకం వచ్చిన తర్వాత, ముందుగా తీసి పెట్టుకున్న పైనాపిల్ రసాన్ని పాకంలో పోసుకుని కలపాలి. దీనిలో కొద్దిగా తినే షోడా కూడా వేసుకోవచ్చు. దీనిని తడి లేకుండా సీసాలో పోసుకుంటే నిల్వ ఉంటుంది. కావాల్సినప్పుడు చల్లటి నీటిలో కలుపుకుని తాగొచ్చు.



బనానా మిల్క్

కావలసిన వస్తువులు

పాలు -అరలీటరు, అరటి పండు -2,

చెక్కెర -100గ్రాములు

వెనిల్లా ఎసెన్సు -కొద్దిగా, కిస్‌మిస్‌లు -కొద్దిగా

తయారుచేయు విధానం

పాలను మరగకాచి చల్లారబెట్టుకోవాలి. బాగా పండిన అరటిపండు గుజ్జు, చెక్కెరను చల్లారిన పాలలో వేసి ఫోర్కుతో గిలక్కొట్టాలి. అంతే బనానా మిల్క్ రెడీ. కాకపోతే మిశ్రమాన్ని కొద్దిసేపు ఫ్రిజ్‌లో పెట్టుకొని తాగేముందు కొద్దిగా వెనిల్లా ఎసెన్సు, కిస్‌మిస్‌లు వేసుకుంటే బావుంటుంది.

మామిడి షర్బత్



కావలసిన వస్తువులు

పుల్లమామిడి కాయ రసం - 1కప్పు,

పంచదార - 2 కప్పులు

ఉప్పు - టీ స్పూను , నీళ్ల - అరకప్పు

తయారు చేయు విధానం

మామిడి కాయలు పెచ్చు తీసి తురమాలి. ఉప్పువేసి గట్టిగా పిసికితే ఊట వస్తుంది. ఒక గిన్నెకు పల్చని బట్ట కట్టి దానితో ఈ కోరును గట్టిగా పిండితే పిప్పి లేకుండా ఊటంతా గిన్నెలోకి వస్తుంది. వేరే పాత్రలో పంచదార వేసి నీళ్లు పోసి పొయ్యిమీద పెట్టి ముదురు పాకం వచ్చేదాకా ఉంచాలి. ముందే తీసి ఉంచుకున్న మామిడి రసం ఇందులో పోసి చల్లారాక సీసాలో పోసుకోవాలి. దీన్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు చల్లటి నీళ్లలో కొద్ది కొద్దిగా కలుపుకుని తాగొచ్చు.

హిమ క్రీములు



ఎండాకాలంలో అందరూ ఇష్టపడి తినే వస్తువు ఐస్‌క్రీం. చల్లచల్లగా నోట్లో వేసుకోగానే కొత్త రుచులు ఇస్తూ కరిగిపోయే ఐస్‌క్రీం తినడంలో ఎవ్వరూ వెనుకబడరు. పిల్లలతో పోటీగా పెద్దలూ, మరీ పెద్దలు కూడా ఉరకలేయడం మనకు తెలిసిందే. పాలు తాగడానికి మారాం చేసి తప్పించుకునే పిల్లలు ఐస్‌క్రీం మాయకు పడిపోతారు. షుగర్ అనీ, డైటింగ్ అనీ స్వీట్లను సైతం దూరంగా పెట్టే వారు కూడా ఈ చల్లని క్రీములకు దాసోహమంటారు. ఎండాకాలమనే పేరుతో ఎప్పుడు పడితే అప్పుడు ఐస్‌క్రీం చప్పన చప్పరించేయడం చూస్తూనే ఉంటాం.

- డా॥కాకర్లమూడి విజయ్

అయితే ఐస్‌క్రీం అనగానే కప్పులే గుర్తుకు రానక్కర్లేదు. కోన్‌లు, స్లైస్‌లూ, పుల్ల ఐసులు కూడా మదిలో కదలవచ్చు. అసలు ఒకప్పుడు పుల్లకు అతికిన ఐసుపై రంగు, రుచి కలిసి వుండేది. ఇప్పటికీ అవి అందుబాటులో వున్నా కాస్త క్రీము కలిపిన పాల ఐసులు మామూలు అయిపోయాయి. విస్తృతంగా, కాస్త చవకగానే లభిస్తున్నాయి కూడా.

మనిషికి కొత్త రుచులపై మోజెక్కువ. ఏవీ కొత్తవి కనిపించక పోతే తానే ఓ కొత్త రుచిని కనిపెడతాడు. పాలూ, పెరుగు, వెన్న, నెయ్యి, జున్ను... ఇవన్నీ పాల తాలూకు ఉత్పాదనలే. వీటి రుచి వీటిదే, కానీ వీటికంటే భిన్నంగా, కొండకచో మిన్నగా ఉండేదే పాలతో తయారైన ఐస్‌క్రీం.

కానీ ఐస్‌క్రీంని ఐస్"క్రీం"గా కనిపెట్టలేదు. పూర్వకాలంలో ఐస్ (గడ్డకట్టిన నీరు)లో పండ్లు, తేనె వంటివి కలిపి సేవించేవారు. అసలు ఐస్‌క్రీం తొలిసారిగా ఎక్కడ, ఎప్పుడు, ఎవరివల్ల పుట్టిందో ఇదమిద్ధంగా తెలీదు కానీ మొత్తానికి చైనా ప్రాంతంలో ఇది తయారై ఉండొచ్చు అని అంటుంటారు. అందుకు ఆధారంగా ఏడవ శతాబ్దిలో షాంగ్ చక్రవర్తి గేదె పాలల్లో ఒక రహస్య పదార్థాన్ని కలిపి ఐస్‌క్రీం తయారు చేయించేవాడని చెపుతారు. ఇటాలియన్ వర్తకుడు మార్కోపోలో 1295లో చైనా నుండి ఐరోపా తిరిగి వస్తుండగా ఐస్‌క్రీం తయారీ విధానాన్ని తీసుకువచ్చాడని ప్రతీతి. వీళ్లందరికంటే ముందే రోమ్‌లో ఐస్‌క్రీంను కనిపెట్టిన వాడు నీరో అనీ, అతను హిమ పర్వతాలనుండి ప్రత్యేకంగా ఐసును తెప్పించి తేనె, పండ్ల మిశ్రమంతో ఐసును (క్రీం అనకూడదేమో- ఎందుకంటే అప్పట్లో నీరో పాలను వాడేవాడు కాదట) తయారు చేయించేవాడట. కానీ 1600లలో మీగడ, పండ్లు, కొన్ని సుగంధ ద్రవ్యాలూ, మసాలా దినుసులు కలిపిన మిశ్రమాన్ని ఐసు, మంచు, సాల్ట్‌పెట్రి అనే ఒక ఖనిజం సాయంతో గడ్డకట్టించేవారు.

అక్కడి నుండి ఐస్‌క్రీం 1700లలో అమెరికా చేరింది. క్రమంగా ఐస్‌క్రీం ఒక విలాస తినుబండారంగా పేరుపొందింది. అక్కడ 1851 వరకూ ఐస్‌క్రీంని ఇంటోన్లే తయారు చేసేవాళ్లు. ఆ సంవత్సరంలో జాకబ్ ఫస్సెల్ అనే పాల వ్యాపారి తొలి ఐస్‌క్రీం ఫ్యాక్టరీ లాంటిదాన్ని ఏర్పాటు చేశాడు.

ఇరవయ్యవ శతాబ్దంలో కనిపెట్టబడిన రెఫ్రిజిరేటర్ వల్ల ఐస్‌క్రీం వ్యాప్తి





కొన్ని జాగ్రత్తలు

♦ మంచి ఎండలో నుండి వచ్చిన వెంటనే ఐస్‌క్రీం తినకండి (ఆ మాటకొస్తే ఫ్రిజ్‌లోని నీళ్లు, కూల్‌డ్రింకులు కూడా తాగకండి). కొద్ది సేపయ్యాక తీసుకోవచ్చు.

♦ మంచి కంపెనీల ఐస్‌క్రీంలే శ్రేష్ఠం. రోడ్లమీద తోపుడు బండ్లపై అమ్మే పుల్లఐస్‌లు ప్రమాదకరం కావచ్చు. జాగ్రత్త.

♦ అటువంటి పుల్లఐసులు వల్ల గొంతు నొప్పితో పాటు తీవ్రమైన జ్వరాలూ రావచ్చు.

♦ మరీ మెత్తగా, జారిపోయేలా వున్న ఐస్‌క్రీంని తినకండి. బాగా చల్లగా కాకుండా కొంచెం వేడెక్కినవే అలా జారుతుంటాయి. అప్పడే సూక్ష్మజీవులు అధికంగా చేరుతుంటాయి.

♦ ఐస్‌క్రీంలో వాడే జిలాటిన్ లాంటి పదార్థాలు కొందరికి సరిపడవు. ఆ లక్షణాలను గమనించి జాగ్రత్త వహించండి.

అనూహ్యంగా పెరిగింది. విపరీతంగా ఐస్‌క్రీం పరిశ్రమలు, అమ్మకాలు జోరందుకున్నాయి. ముందు రోజుల్లో ఒకటిరెండు రుచుల్లో లభించిన ఐస్‌క్రీములు నేడు వెయ్యికి పైగా ఫ్లేవర్లలో లభిస్తున్నాయి. ఎన్ని రుచులున్నా అధికంగా అమ్ముడయ్యేది మాత్రం వెనిల్లా ఫ్లేవరేనట. ప్రజలకి చాక్లెట్ ఫ్లేవర్ ఇష్టమైనా అది వెనిల్లా తరువాతే. విచిత్రమేమిటంటే, ప్లెయిన్ ఐస్‌క్రీంపై చాక్లెట్ ద్రవాన్ని వేసుకుని తినడానికి అత్యధికులు మక్కువ చూపిస్తారని తేలింది.

ఒక పక్క అమెరికాలో తలసరి ఐస్‌క్రీం తినడం సగటున 25 లీటర్ల వరకూ ఉంటే మన దేశంలో మాత్రం ఆ సగటు 100 మిల్లీ లీటర్ల దరిదాపుల్లోనే ఉంది. కొన్ని కంపెనీలు చవకగా అందిస్తున్నా ఐస్‌క్రీం ఇంకా సామాన్య జనాలలోకి అంతగా వెళ్లలేదనే చెప్పాలి.

ఐస్ ఒకప్పుడు నీళ్లలో పంచదార, రంగు, ఎసెన్సు కలిపి, ఒక పుల్ల చుట్టూ ఘనీభవింప చేసిన ఆకారాల్లో మాత్రమే వుండేది. అటువంటి ఐసులు ఈనాటికీ గిరాకీ తగ్గకుండా అలాగే వున్నాయి. ధర తక్కువ కావడం వల్ల మన దేశంలో అటువంటి పుల్ల ఐసలకు డిమాండ్ ఎక్కువ. మరో పెద్ద ఐస్ గడ్డను చిత్రిక పట్టి, అలా వచ్చిన ఐస్‌పొడిని ఒక పుల్ల చుట్టూ గట్టిగా వొత్తి, దానిపై రంగు నీళ్ల పొయ్యడం. ఈతరహా ఐసులు మరీ చవక. ఇవి చిన్న పిల్లలకు బాగా ఇష్టం వాళ్లకి ఐసు తినడం సరదా కనుక.

కానీ ఐస్‌క్రీం తయారీ అలా కాదు. పాలు, క్రీంతో పాటు మిగతా పదార్థాలు కలిపి గుడ్డును గిలకొట్టినట్టు గిలకొట్టాలి. ఆ కారణంగా నీరు ఐసలా మారదు. మృదువుగా తయారౌతుంది. పైగా దాదాపు 50 శాతం గాలి చేరి ఒకరకమైన రుచిని ఇస్తుంది. ప్రస్తుతం సులభంగా ఐస్‌క్రీం లభిస్తుండడంతో ఎవరూ ఇళ్లలో చేయడానికి మొగ్గు చూపడంలేదు.



వాస్తవానికి ఐస్‌క్రీంలకి ఎండాకాలం, మరోకాలం అంటూ ప్రత్యేకత ఏమీ లేదు. ఏదో ఎండాకాలంలో చల్లని పదార్థమని మనం ఇప్పుడు చెప్పుకుంటున్నాం కానీ, ఏ కాలంలో అయినా తగిన జాగ్రత్తలతో ఐస్‌క్రీంని లాగించొచ్చు. దాని రుచి అలాంటిది. కొంతమందికి అది ఆసాంతం మృదువుగా వుండటం ఇష్టం. కొంతమందికి అక్కడక్కడా కరకరలాడే బటర్‌స్కాచ్ ఇష్టం. ఇంకొంతమందికి అందులో పళ్లముక్కలూ, ఎండుపళ్లూ కావాలి. మరికొందరికి దాన్ని కాఫీలో (కోల్డ్) కలుపుకోవడం సరదా. నాకు అంతుబట్టని రుచి గులాబ్‌జామ్‌లో ఐస్‌క్రీం కలపడం! జిహ్వకో రుచి.

★

ఇవి తెల్సా...!

★ పద్దెనిమిదవ శతాబ్ద ప్రారంభంలో అమెరికాలో ఒక గవర్నర్ ఇచ్చిన డిన్నర్ పార్టీలో ఐస్‌క్రీం వడ్డించినట్టు వివరిస్తూ రాసిన ఒక లేఖ లభించింది.

★ అమెరికా అధ్యక్షుడైన జార్జ్ వాషింగ్టన్‌కి ఐస్‌క్రీం అంటే మహాపిచ్చి.

★ న్యూ యార్క్‌లో, 1776లో తొలి ఐస్‌క్రీం పార్లర్ నెలకొల్పబడింది.

★ ప్రపంచంలో అత్యధికంగా ఐస్‌క్రీంని తినేవాళ్లు ఉష్ణదేశాల్లోని వాళ్లు కాదు. అమెరికాలోనే! ఆ తరువాతి స్థానం మరో శీతల దేశమైన న్యూజిలాండ్‌ది.

★ అత్యధికంగా ఇష్టపడే ఐస్‌క్రీం ఫ్లేవర్ - వెనిల్లా! ఈ ఫ్లేవర్ అమ్మకాలు దాదాపు 30శాతం!

★ వెల్లుల్లి ఫ్లేవర్ ఐస్‌క్రీం కూడా వుంది తెలుసా?

★ మరో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ 1984లో జులై మాసాన్ని జాతీయ ఐస్‌క్రీం మాసంగా ప్రకటించాడు.

★ తొలి రోజుల్లో ఐస్‌క్రీం గాజు గ్లాసుల్లో సర్వ్ చేయబడేది. అలా చేయబడిన గ్లాసులను తిరిగి ఇవ్వకుండా కస్టమర్లు తీసుకెళ్లిపోతుండడంతో, ఐస్‌క్రీం కోన్‌ను తయారు చేశాడట అమ్మకం దారుడు. దాన్ని 1903లో పేటెంట్ చేసి, ఆ మరుసటి సంవత్సరం ప్రదర్శించాడట. గ్లాసుల దొంగతనం కాదుకానీ, ఐస్‌క్రీం డిమాండ్‌కు సరిపడా గ్లాసులు లేకపోవడంతో అతను కోన్‌ను తయారు చేయవలసి వచ్చిందని కొందరి వాదన. ఇంతకీ ఈ కోన్‌ను రూపొందించిన వ్యక్తి ఇటాలో మార్చియోని.

★ సోడాలో ఐస్‌క్రీం కలిపి అమ్మడం రాబర్ట్ గ్రీన్ తో ప్రారంభమైందట.

★ అత్యధికంగా ఐస్‌క్రీం జుర్రేసే టాప్ టెన్ దేశాలు - అమెరికా, న్యూజిలాండ్, డెన్మార్క్ ఆస్ట్రేలియా, బెల్జియం, స్వీడెన్, కెనడా, నార్వే, ఐర్లాండ్, స్విట్జర్లాండ్.

★ ఐస్‌క్రీంలో కొవ్వు పదార్థాలు, తీయగా ఉండటం వలన కాలరీలు ఎక్కువ. కాబట్టి స్థూలకాయులు కాస్త నాలుకను అదుపులో వుంచుకోవాలి. అప్పుడప్పుడూ ఐస్‌క్రీం తినడం వల్ల నష్టమేమీ లేదుకానీ విపరీతంగా తింటే మాత్రం డేంజరే!

మహాకవి కథాకళి



శ్రీ.శ్రీ కథలు
అనువాద కథలు, వెల : 120/-, పేజీలు : 267,
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్.
మరియు అన్ని విశాలాంధ్ర బుక్ హౌస్‌లు.

కొత్త పుస్తకాలు

మహాకవిగా వేల హృదయాలకు అత్యంత ప్రియతముడైన శ్రీశ్రీ పేరు అనగానే పదండి ముందుకు అంటూ మున్ముందుకు నడిపే మహాప్రస్థానమే మదిలో మెదులుతుంది. తర్వాతి కాలంలోనూ ఆయన అనేకానేక రచనలు చేసినా ఆయనను అజరామర అక్షర స్ఫూర్తిగా నిలిపింది ఆ కవిత్వమే. అయితే అంతకు ముందూ ఆ తర్వాత కూడా ఆయన కలం నిర్విరామంగా రాస్తూనే వుంది. 1937లో నేను సైతం అన్న 'జయభేరి' గీతంతో ఆయన అధునిక కవిత్వానికి నాంది పలికాడు.కాని అంతకు ముందు ఆయన సంప్రదాయ భాషలో కవిత్వం రాసి 'ప్రభవ' అనే కావ్యం ప్రచురించాడని అందరికీ తెలుసు. అయితే దాంతో పాటు కథలు కూడా రాశాడని మాత్రం చాలా మందికి తెలియదు.పాఠశాల దశలోనే పద్యం చెప్పిన శ్రీశ్రీ బాల్యం నుంచీ సాహిత్య పిపాసి. 1926లోనే శ్రీశ్రీ (అప్పటికి ఇంకా శ్రీరంగం శ్రీనివాసరావు మాత్రమే) లలిత పత్రికలో 'ఆనంద మందిరము' అనే కథ గ్రాంథిక భాషలో రాశాడు. మంచివాడైనప్పటికీ మద్యపాన వ్యసనానికి లోబడి పోయిన భర్తను చిన్న నాటకమాడి దారికి తెచ్చుకున్న భార్య కథ అది. తదుపరి కథ మాత్రం మళ్లీ 1938లో గాని రాయలేదు. అప్పటికీ ఆయన కవితా మార్గం స్పష్టమై పోయింది. సీతయ్య పేరిట ఒక మధ్య తరతి పాత్రతో రాసిన కథ 'భారతి' పత్రికలో ప్రచురితమైంది. తర్వాత కాలంలో ఆయన అడపా దడపా కథలు రాస్తూ వచ్చారు. ఇవి మొత్తం 35 వున్నాయి. ఇవేవీ అచ్చంగా కథ నిర్వచనంలో ఇమిడేవి కావు. అలా అని కథలు కాదని కొట్టేయడానికి వుండదు. శ్రీశ్రీ ప్రయోగశీలతను ఆత్మిక ఘర్షణకూ ఈ కథలు అద్దం పడతాయి. బాధ కవిత్వానికి పర్యాయపదం, ఐశ్వర్యం ఎదుట దారిద్ర్యం వంటి పేర్లే విచిత్రంగా ధ్వనిస్తాయి. శ్రీశ్రీ సృష్టించిన కోనేటి రావు పాత్ర మధ్య తరగతి మనోభావాలను మనోజ్ఞంగా చిత్రించింది. తర్వాతి కాలంలో కొకు సృష్టించిన సీతప్పకు రావిశాస్త్రి 'అల్పజీవి'కి నమూనా అనదగిన లక్షణాలు కలిగివుంటుంది. గుమాస్తా జీవితంలోని యాంత్రికతను ఆయన ప్రత్యేక శ్రద్ధతోచిత్రిస్తాడు. ఈ సంపుటిలో కథా శిల్పం గురించిన కథలు, భాషా విన్యాసాలు, మనో విశ్లేషణలు అన్నిటినీ కథల పేరిటనే రాశాడు. ఇవే గాక 1976 ఆ గస్టు -77 మే మధ్య లో జ్యోతి పత్రికలో నవరసాలను తీసుకొని ఒకో రసంపై ఒకటి చొప్పున రాసిన కథలు మరో కోవకు చెందుతాయి.

అనువాద కథల్లో మొదటిగా వున్న సశేషము కూడా 1929లో ఆనందభారతిలో వచ్చింది. ఇది గాక మరో పాతిక వరకూ వున్నాయి. ఇంగ్లాండు, జర్మనీ,ఇటలీ దేశాల కథలను తెలుగు వారికి పరిచయం చేశాడు. విలియం సారోయన్ కథలను ఆయన ఎక్కువగా అనువదించారు. తర్వాత మపాసా అంటే కూడా చాలా ఇష్టం. షెర్లాక్ హోమ్స్ రాసిన డిటెక్టివ్ కథల అనువాదాలు చూస్తాము. హాస్యం అంటే చాలా ఇష్టమైన ఆయన చార్లెస్ డికెన్స్ పిక్‌విక్ పేపర్స్‌ను అనుకరిస్తూ కొన్ని రచనలు చేశాడు. చైనా రచయితలు లూసన్ వంటివారి కథలనూ అనువదించాడు. అయితే మొత్తంపైన ఇవి ఆయన ప్రతిభనూ ప్రయోగశీలతనూ వెల్లడించినంతగా ప్రగాఢ ముద్ర వేస్తాయని చెప్పలేము. ఈ కథలన్నిటినీ పరిశోధించి వెలికి తీసి సంపుటీకరించినందుకు చలసాని ప్రసాద్ ఎంతైనా అభినందనీయులు. 1999లో విరసం పక్షాన వెలువడిన ఈ సంపుటాన్ని విశాలాంధ్ర వారు పునర్ముద్రించారు. మహాకవి కథా పార్శ్వాన్ని తెలుసుకోవడానికి ఈ సంపుటం చదవాల్సిందే. వివిధ ప్రక్రియల మధ్య తేడాను కూడా తద్వారా తెలుసుకోవచ్చు.

\- తెర

గాయపడ్డ అక్షరం
కుంచే నాగ సత్యనారాయణ
వెల : 50/-,
పేజీలు : 68.
ప్రతులకు :
అన్ని పుస్తక షాపులు.



కవితోద్యానం
(పద్యకావ్యం)
పిట్టా సత్యనారాయణ
వెల : 50/-,
పేజీలు : 110.
ప్రతులకు :
అన్ని పుస్తక షాపులు.



ఇంద్ర ధనసు (కవితా సంపుటి)
యస్. వివేకానంద
వెల : 40/-, పేజీలు : 66.
ప్రతులకు : యస్. వివేకానంద
వసుంధరా పబ్లికేషన్స్
ఇం.నెం.11-3-34/9
రోడ్ నెం.15. శ్రీ వెంకటేశ్వరా కాలనీ.
సరూర్ నగర్, హైదరాబాద్.
మరియు
విశాలాంధ్ర, నవోదయ, నవయుగ బుక్ హౌస్‌లు

కూరగాయలతో ప్రాణులు

కొంతమంది వుంటారు చూశారూ...మట్టిని, రాళ్లను, ఇసుకను... కూరగాయలను సైతం బొమ్మలుగా మార్చేస్తారు. వాటిని చూశామా... చూపు మరల్చలేం. కావాలంటే ఈ బొమ్మలనే చూడండి. బంగాళ దుంపలు, వంకాయలు, క్యారెట్లు, గుమ్మడికాయలు, సొరకాయలు, క్యాబేజీ, క్యాలిఫ్లవర్, మొక్కజొన్న పొత్తులు, పచ్చి మిరపకాయలు వంటి రకరకాల కూరగాయలతో చక్కగా సింపుల్‌గా జంపుతులు, పక్షుల బొమ్మలు చేసేశారు. ఇంతకీ వీటిని చూస్తోంటే ఏమనిపిస్తోంది?! 'అదే మరి ఆర్టంటే' అనా!

చీమ - మిడత

-చూటీ

కథా నిలయం

అనగనగా ఒక చీమ, మిడత వుండేవి. రెండూ ఒకే చోట నివసించేవి. పైగా మిత్రులు కూడా. అయితే రెండిటి మనస్తత్వాలు పూర్తి విరుద్ధంగా వుండేవి. చీమ ఎప్పుడూ కష్టపడి పనిచేస్తుండేది. నిముషం కూడా వృథా చేసేది కాదు. ఎప్పుడూ పని. పని. మరి మిడతో! ఎప్పుడూ వినోదం. విలాసం. దానికి గిటార్ మోగించడమంటే చాలా ఇష్టం. పొద్దస్తమానం గిటార్ మోగించుకుంటూ పాటలు పాడుకుంటూ గడిపేసేది. అలా అలా పొలాల వెంట చెట్ల వెంట తిరుగుతూ గిటార్ వాయించుకుంటూ నేస్తాలతో కలిసి సంతోషంగా సమయం గడిపేసేది.

♦♦♦

అది వేసవి కాలం. ఎప్పటిలాగే ఆరోజు కూడా మిడత ఆహారం సేకరిస్తోంది. ఒక పెద్ద గోధుమ కంకిని తీసుకొని పుట్టలోకి లాక్కెకుతోంది. అయితే అది బాగా బరువుగా వుండడంతో ఎంతో కష్టపడితే తప్ప ముందుకు కదలడంలేదు. అయినాసరే పట్టువదలకుండా లాగుతూనే వుంది చీమ. సరిగ్గా ఆ సమయంలోనే మిడత అటుగా వచ్చింది. ఎప్పటిలాగే నేస్తాలూ...గిటారూ ...పాటలూ....ఒకటే హంగామాగా వుంది. అంత హడావిడిలోనూ చీమను చూచి పలుకరించింది.

"హలో...నేస్తామా! బాగున్నావా!! అబ్బా...నీతో ఇదే చావు. ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూనే వుంటావు. ఇదిగో ఆ కంకి చూడు. ఎంత పెద్దగా వుందో? దాన్ని నీ పుట్టలోకి లాక్కెళ్లాలంటే తెల్లారుతుంది. పోనీ నేను సాయం చేయనా! చిటికెలో ఈ కంకిని పుట్టలోకి చేరుస్తా..." అంది.

దానికి చీమ "అలాగే మిత్రమా! కాకపోతే నేను రోజంతా ఈ పని చేస్తుంటాను. అప్పుడెవరు సాయం చేస్తారు?!" అంటూ సున్నితంగా తిరస్కరించింది.

మిడత మాత్రం అదేం పట్టించుకోకుండా తన మిత్రబృందంతో కలిసి వెళ్లబోయింది.

అప్పుడు చీమ కలుగచేసుకొని..."నేస్తమా! నువ్వు ఏమీ అనుకోకపోతే ఒక మాట. ఇది వేసవి కాబట్టి మనం ఎలా ఆడుతూ పాడుతూ గడిపినా రోజులు సంతోషంగా గడిచిపోతాయి. కానీ శీతాకాలం సంగతి ఆలోచించావా? అప్పుడు మనకు బయటకు వెళ్లడానికి వుండదు. ఆహారం దొరకడమే కష్టమైపోతుంది. అందుకే వేసవి కాలంలోనే కాస్త ఆహారాన్ని పోగుచేసుకోవాలి. నిన్ను చూస్తే అలా చేస్తున్నట్టు లేదు. ఇలా అయితే మాత్రం నువ్వే బాధపడాల్సి వస్తుంది. ఏదో నేస్తానివి కాబట్టి వుండబట్టలేక చెప్పానంతే" అంది మెల్లగా.

మిడత మాత్రం నవ్వుతూ..."మిత్రమా! నేను ఎప్పుడూ ఇలాగే జాలీగా సంతోషంగా వుంటాను. రోజులు బాగానే గడిచిపోతాయి. కొంతమంది వుంటారు. రోజంతా కష్టపడుతూనే వుంటారు. జీవితమంతా కష్టపడుతూనే వుంటారు. ఎప్పుడూ సుఖపడిన దాఖలాలు వుండవు. ఉదాహరణకు నిన్నే తీసుకుందాం. ఎప్పుడు చూడూ ఏదో ఒక పని చేస్తూనే వుంటావు. అందుకు నాకు చాలా గర్వంగా కూడా వుంటుంది. కానీ ఎప్పుడు సుఖపడతావు? నాలాగా ఎంజాయ్ చెయ్యడం కూడా నేర్చుకోమ్మా..." అంటూ వెళ్లిపోయింది.

ఆ మాటలేం పట్టించుకోకుండా తన పనిలో తను మునిగిపోయింది చీమ.

♦♦♦

కాలం ఒక చోట ఆగిపోదుగా. నడుస్తూనే వుంటుంది. అలా అలా చలికాలం వచ్చింది. అప్పుడు చూడాలి మిడత పాట్లు. ఎప్పుడూ ఆటలు, పాటలు, గిటారు వాయిద్యాలు అంటూ తిరిగే మిడతకు ఆకలి పట్టుకుంది. మరి ముందు జాగ్రత్త తీసుకోలేదుగా. ఒక్క గింజ కూడా దాచి పెట్టుకోలేదు. దాంతో ఇంట్లో వున్న వస్తువులన్నీ అమ్ముకుని ఎలాగో అరకొరగా కడుపు నింపుకోసాగింది. అయితే రోజులు గడిచే కొద్దీ ఇంట్లో ఏ వస్తువూ మిగల్లేదు. ఒక్క వయోలిన్ తప్ప. ఆఖరుకు అది కూడా అమ్మేసింది. ఇల్లు కూడా పడిపోయింది. తినడానికి తిండి లేదు. వుండడానికి ఇల్లు లేదు. బయటేమో ఒకటే మంచు, చలి. ఏం చేయాలో పాలుబోక చీమ దగ్గరకెళ్లింది. తన బాధంతా చెప్పుకుని ఏడ్చింది. పాపం చీమ దయతలిచి దాన్ని ఇంట్లోకి ఆహ్వానించి అతిథి మర్యాదలు చేసింది. అప్పుడు మిడతకు గతంలో చీమ చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. ఇక ముందు తను కూడా చీమలాగా కష్టపడాలనుకుని నిర్ణయించుకుంది. అలాగని చీమకు కూడా చెప్పింది. మిడతలో మార్పు వచ్చినందుకు చీమ ఎంతగానో సంతోషించింది.